ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
గురువారం 10, ఆగష్టు 2023 16 పేజీలు



## ఎన్నికల గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త: కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలోని ఎన్నికల గోదామును జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. గోదాములో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి పటిష్ట భద్రత కొనసాగించాలని చెప్పారు. గోదాంకు వేసిన తాళపు సీల్‌ను పరిశీలించారు. తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్నికల పర్యవేక్షకులు ప్రసాద్, రంగా ప్రసాద్, శర్మ, సాయికృష్ణ పాల్గొన్నారు.

### అధికారిక లీజులు

# అక్రమ సంపాదనలు



- పొగాకు బోర్డులో చీకటి వ్యాపారం
- పేద రైతుని ముంచుతున్న దళారీలు
- ఓ మాజీ ఐఎఎస్‌కి 20కి పైగా లైసెన్సులా ?
- ఎన్‌ఓసిలతో పనిలేకుండానే హక్కు మార్పిడిలు
- బ్యాంకుల్లో పేరుకుంటున్న ఎన్‌పిఎలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : అక్రమాలకు తావు ఉండదని పేరున్న భారత పొగాకు బోర్డు కూడా దీనికి మినహాయింపు కాదని తెలుస్తున్నది. బ్యారన్‌లు ఉన్నా., ఈ సాగు చేయని పెద్దలెందరో తమ లైసెన్సులను "లీజులకు" ఇస్తున్న క్రమంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు కొందరు కీలక ప్రముఖులే ప్రభాతవార్తకు ఉప్పందించారు. వర్జీనియా సాగు చేయని రైతులెవరైనా.,వాళ్ళ బ్యారన్లను ఇతరులకు కవులుకి ఇచ్చుకోవడం తప్పుకాదు కానీ., దీని మాటున సాగు తున్న దందా మాత్రం చాలా ప్రమా దకరంగా ఉన్నది. క్రమేపీ పొగాకు బోర్డుతో పాటు, బ్యాంకింగ్ వ్యవస్థని భ్రష్టుపట్టించే దిశగా తప్పటడుగులు పడుతున్నా యి. ఇది చాలా ముఖ్య మైన అం శం. దీనికి సంబంధించి ప్రభాతవార్త సేకరించిన వివరాలిలా ఉన్నాయి.



2 లో..







### సాంప్రదాయాలను పాటించడంలో..

# గిరిజనులు ఆదర్శం

- -ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు
- -ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో







భద్రాచలం ప్రభాతవార్త: ఇతిహాస, నాగరికత, సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో గిరిజనులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం భద్రాచలంలోని ఆదివాసీ గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హా జరయ్యారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు, గంటల దొర, మల్లు దొర ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్‌లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసీ

2 లో..





2లో...

## నకిలీ సోని టీవీల అమ్మకాలు

### నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఖమ్మం (రూరల్), ఆగస్టు 9, ప్రభాతవార్త ః మండలంలోని చుట్టు పక్కల గ్రామాలలో తిరుగుతూ నకిలీ సోని టీవీలను అమ్ముతున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూరల్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ బస్వరెడ్డి,



16లో.

## కేటీపీఎస్ 5, 6 దశల కర్మాగారాన్ని సందర్శించిన జెన్కో డైరెక్టర్

## పినపాక ఏజెన్సీలో 9 చెక్‌డ్యాంలకు రూ.67.22 కోట్ల నిధులు

-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



16లో.



# సాంప్రదాయాలను పాటించడంలో గిరిజనులు ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి..)

దినోత్సవంగా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసీ తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ప్రపంచంలో 7 బాషలు ఉన్నాయని 90 శాతం భాషలు ఆదివాసీకి సంబంధించినవని, భాషలు లేని ఆదివాసీలు 5 శాతం మాత్రమే ఉన్నారని, ఆదివాసీలు తక్కువ మంది మాత్రమే భాషలో మాట్లాడతారని, ఇలా ఉండడం వల్ల మన భాష సంస్కృతి సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని అన్నారు. దాదాపు పది కోట్ల మంది జనాభా తెలుగు మాట్లాడతారని, అమెరికా దేశం వారు కూడా తెలుగు నేర్చుకుని మాట్లాడడానికి ప్రయత్నిస్తారని, అయినా వారి సాంప్రదాయాన్ని భంగం కలిగించుకోరని ఆదివాసీ కుటుంబాలు వారి పిల్లలకు చిన్నప్పటినుంచి సంస్కృతి సాంప్రదాయాలు బాషలో ప్రాముఖ్యతను తల్లిదండ్రులు నేర్పించాలని అన్నారు. ఆదివాసీ గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు సంప్రదించవచ్చని, ఆదివాసీ గిరిజనుల కోసం తప్పనిసరిగా వారి జీవనోపాధికి కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసీ తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకొని జీవించడానికి ఐటీడీఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్, పీఓగా కొత్తగా బాధ్యతలు స్వీకరించినందున గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, వివిధ గిరిజన సంఘాల నాయకులకు సన్మానించారు. అలాగే పదో తరగతిలో ఏ గ్రేడ్ సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మికి ప్రత్యేకంగా ఐసిడిఏపీఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, ఎక్స్ ఎంపీ మీడియం బాబురావు, గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర, పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, శ్రీరామ్ మూర్తి, సుధారాణి, అరుణ, వెంకటరావు, వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక లీజులు-అక్రమ సంపాదనలు

(మొదటి పేజీ తరువాయి..)

**లీజుల మాటున చీకటి వ్యాపారం :**

ఉత్తరాంధ్ర తేలిక నేలలతో (ఎన్ఎల్ఎస్) పాటుగా, ఆంధ్రా దక్షిణ భాగపు జిల్లాలన్నింటిలో వర్జీనియా పెద్దఎత్తున సాగవుతున్న విషయం తెలిసిందే. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట పరిసర మండలాలన్నీ ఈ ఎన్ఎల్ఎస్ లోకే వస్తాయని ఇంతకుముందే చెప్పాం. జంగారెడ్డిగూడెం-1, జంగారెడ్డిగూడెం-2, కొయ్యలగూడెం, దేవరపల్లి వేలం కేంద్రాల్లో ఏటా పొగాకు కొనుగోళ్ళు జరుగుతాయనేది కూడా ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐతే ఎవరైతే లీజుల ద్వారా బ్యారన్ లైసెన్స్‌లను చేజిక్కించుకున్నారో, వీరిలో కొందరు వాటిని దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ అక్రమం ఎలా సాగుతున్నదో చర్చిద్దాం. చాలామంది సన్నచిన్నకారు రైతులు మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో, వర్జీనియా సాగునే అనాదిగా సాగిస్తున్నారు. వీరు పండించిన పంటను వేలం కేంద్రాల్లో అమ్మిసొమ్ముచేసుకోవాలంటే..వీరి చేతిలో అవసరమైనన్ని లైసెన్స్‌లు ఉండటం లేదు. మరి ఎలాగైనా ఈ రైతులు తమ ఉత్పత్తులను ట్రేడర్లకు విక్రయించాలి. ఇదిగో ఇదే అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొందరు దళారీలు తమ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారు. అనేకమంది నిరుపేదల నుంచి లీజులద్వారా (అతి తక్కువ ధరలకి) వారి లైసెన్స్‌లను చేజిక్కించుకున్న ఈ మధ్యవర్తులు, వీటిద్వారా చీకటి వ్యాపారానికి తెరలేపినట్లు ప్రచారం జరుగుతున్నది. వేలం కేంద్రాల గేట్ల వద్ద ఈ పెద్దమనుషులు ఏకంగా తిష్టవేసుక్కూర్చుని..కష్టపడి పండించిన రైతులకు "సేల్‌రూట్" చూపించి, క్వింటాల్‌కి గరిష్ఠంగా రూ.4వేల కమీషన్లు దిగమింగి, ఆ ఉత్పత్తులను అమ్మిస్తున్నారట. తమ కష్టం దోపిడీకి గురవుతున్నదని తెలిసినా వాస్తవంగా ఆరుగాలం శ్రమించి, పొగాకును పండించిన ఈ అభాగ్య రైతాంగానికి ఇంతకన్నా మరోదారి లేక, ఇలా తెగనమ్ముకుంటున్నారని తెలుస్తున్నది. వ్యవసాయం చేయకుండా, విలాసవంతమైన జీవనాన్ని గడుపుతున్న కొందరు డాక్టర్లు, ఇంజనీర్లు, బడావ్యాపారులు, కోట్లకు పడగలెత్తిన శ్రీమంతులు, ఒక ఐఎఎస్ అధికారి, ఇలాంటి క్యాటగిరిల వారిలో ప్రతీ కుటుంబంలో 20నుంచి40 దాకా బ్యారన్ లైసెన్సులున్నాయనేది అనధికారక సమాచారం. మరి వీరంతా పొగాకుని పండించరు కదా ? వీరి చేతుల్లోని లైసెన్సులను కొందరు పెట్టుబడి దారులు కవులుకి తీసుకుని, వాస్తవంగా శ్రమించి పండించిన రైతుల ఉత్పత్తులను, వేలం కేంద్రాల గేట్లవద్ద దారికాచి చేజిక్కించుకుని, ఇలా పెద్దమొత్తంలో కమీషన్లు దండుకుని, రూ.కోట్లు కొల్లగొడుతున్నట్లు అందులోని సీనియర్ రైతు ప్రముఖులు సయితం వాపోతున్నారు. ఇది చాలా పెద్ద కుంభకోణం. కష్టపడి పండించిన రైతుల చేతుల్లో సేల్ మార్గాలుండవు. అసలు వ్యవసాయమే చేయని వైట్‌కాలర్స్ కుటుంబాల్లో లెక్కకుమించిన లైసెన్సులుంటాయి. వాటిని దళారీలు లీజుల రూపంలో కాజేసి, ఇలా సామాన్యుడి కష్టాన్ని దోచేస్తున్నారు. దేవరపల్లి వేలం కేంద్రం వద్ద ఇటీవల విజిలెన్స్ దాడుల్లో తొలిసారిగా ఈ మాఫియా ఆగడాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది.

**ఎన్ఓసిలు లేకుండానే లీజు హక్కులు :**

పొగాకు ఉత్పత్తిదారులకు బ్యాంకులు రుణాలిస్తాయనేది అందరికీ తెలిసిందే. అయితే కొందరు సకాలంలో తమ రుణాలను చెల్లించకుండా బ్యాంకులకు బకాయిలు పడ్డ రైతులున్నారు. సరే అది వారి వ్యక్తిగత ఆర్థిక సమస్యలు. ఇందులో తప్పు లేదు. కానీ ఇలా బ్యాంకులకు రుణబకాయిలున్న వారు ఎలాగూ మరుసటి సంవత్సరం, తిరిగి పొగాకుని పండించడానికి ఇష్టపడట్లేదు. ఎందుకంటే ఆయా బ్యాంకులు తమ కష్టాన్ని వారి బకాయిల్లో జమ చేసుకుంటాయేమోననే భయం. ఇది నిజం కూడా. ఇలాంటి వారిని గుర్తించి మరీ దళారీలు వారి నుంచి అతి తక్కువ ధరలకు బ్యారన్ లైసెన్స్‌లను లీజు పేరిట సొంతం చేసుకుంటున్నారు. నిజానికి ఒక బ్యారన్ లైసెన్స్‌ని వేరొకరి పేరిట మార్చుతున్నప్పుడు, ఆ బ్యారన్ తాలూకా "బ్యాంకు ఎన్ఓసి" ఇవ్వాలి. ఈ రైతు ఏవిధమైన రుణ బకాయిలు లేరని ధృవీకరిస్తేనే తప్ప, పొగాకు బోర్డు పేరు మార్పిడి చేయకూడదు. కానీ ఈ నిబంధనలేవీ లేకుండానే రైతువారీ అనే దృష్టితో ఉదారంగా పొగాకు బోర్డు లైసెన్స్‌ల మార్పిడి చేసేస్తున్నది. ఇందులో కూడా బోర్డువారిని తప్పు పట్టలేము. కానీ అలా లైసెన్సులను సొంతం చేసుకున్న కొందరు పెద్దలు మాత్రం ఇలా అక్రమవ్యాపారానికి ద్వారాలు తెరిచి, కోట్లు దండుకుంటున్నారట. దీనివల్ల బ్యాంకులు దివాళా తీసే దుస్థితి దాపురించింది. ఎవరికి వారు పొగాకు సాగు పేరుతో రుణాలు పొందడం, అవి తీర్చకుండా తమ లైసెన్స్‌లను లీజులకిచ్చి పబ్బం గడపడం జరుగుతుంది. దీనివల్ల వీరికీ నష్టమే. అందరూ ఇలానే చేస్తారని అనలేము కానీ, కొందరు చేసినా వ్యవస్థకు నష్టమే కదా.

**ఎవరా మాజీ ఐఎఎస్ ?**

ఎన్ఎల్ఎస్ పరిధిలో ఓ మాజీ ఐఎఎస్ కి కూడా 20కి పైగా లైసెన్సులున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆ సార్ వారు ఏనాడూ కిలో పొగాకుని పండించి ఎరుగరు. కానీ వారి పేరుమీద ఉన్న లైసెన్స్‌ల నుంచి మా త్రం రూ.కోట్ల విలువైన పొగాకు అమ్మకాలు జరుగుతాయని అంటున్నారు. మరి ఇదెలా సాధ్యమో పొగాకు బోర్డు వారే లోతుగా విచారణ జరిపించాలి.

**ఆదాయాన్ని కోల్పోతున్న పొగాకు బోర్డు :**

పొగాకు బోర్డు వారు గడచిన సీజన్‌కి గాను 142 మిలియన్ టన్నుల పొగాకు ఉత్పత్తి లక్ష్యాన్ని పెట్టుకోగా, గరిష్ఠంగా ఇది 170 మిలియన్ టన్నులకు చేరే అవకాశం కనిపిస్తున్నది. ఇందులో ఎంతోకొంత శాతం ఇలా చీకటి దారిలో లైసెన్స్‌లీజుల మాటున దందాయిజం నడుస్తున్నట్లు ఆరోపణలున్నాయి. "బోర్డు- రైతు-ట్రేడర్" ఈ ముగ్గురూ కాకుండా, దళారీలు బోర్డు ఆదాయానికి ఇలా పెద్ద కన్నం పెడుతున్నట్లు బాధ్యతగల రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. టార్గెట్‌కి మించి పండించిన పంటనుంచి పెనాల్టీల రూపంలో బోర్డుకి దక్కవలసిన ఆదాయమంతా గంగలో కలిసిపోతున్నది. కష్టపడి వాస్తంగా పొగాకు సాగుచేసే బడుగుజీవులకు కన్నీరే మిగులుతున్నది. ఈ నేపథ్యంలోని మరిన్ని చీకటికోణాలను ప్రభాతవార్త ప్రజలముందుంచుతుంది. ఇప్పటికైనా బోర్డు ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపించాలని సగటు రైతు కోరుతున్నాడు.

# నకిలీ సోని టీవీలు అమ్మకాలు

(మొదటి పేజీ తరువాయి..)

సీఐ రాజిరెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ, సిబ్బంది పాల్గొని మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని రూరల్ స్టేషన్‌లో విచారించగా హైదరాబాద్‌లో అసెంబుల్డ్ టీవీలు కొని వాటిపై సోని స్టిక్కర్స్ అంటించి మండలంలోని చుట్టు పక్కల తిరుగుతూ అమాయక ప్రజలు నమ్మ చూపుతూ ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 2లక్షలు 90వేలు, లెడ్ స్మార్ట్ టీవీలు 43ఇంచులవి 32, వయోగనర్ కార్ యాక్టీవ్ హోండా, స్కూటీలు 2 స్వాదీనం పరుచుకున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఎక్కడా ఏలాంటి అసాంఘీక కార్యకలాపాలకు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# పిహెచ్‌సిల పనితీరు మెరుగు పరుస్తాం

## నూతన జిల్లా వైద్యాధికారి అంబరీష



గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

జిల్లాలో పిహెచ్‌సిల పనితీరు మరింత మెరుగు పరచి రోగులకు సక్రమమైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామని నూతనంగా డిఎంహెచ్‌ఓగా భాధ్యతలు చేపట్టిన డాక్టర్ అంబాల అంబరీష అన్నారు. భాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బుధవారం గూడూరు మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిలతో పాటు గూడూరు సిహెచ్‌సిని సందర్శించారు. పిహెచ్‌సిల సందర్శన సందర్భంగా ఆయా ఆసుపత్రులలో సిబ్బంది హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చిన రోగులు, చిన్నపిల్లల తల్లులు, గర్భిణీలతో ఆయన మాట్లాడి ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూడూరు సిహెచ్‌సిలో డిఎంహెచ్‌ఓ అంబరీష విలేకరులతో మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు పిహెచ్‌సిలలో నిరంతరం కొనసాగించేలా చూస్తామన్నారు. పిహెచ్‌సిల నిర్వహణలో ఇప్పటి వరకు ఏమైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని గుర్తించి సరి చేస్తామన్నారు. ఆసుపత్రుల మౌలిక సౌకర్యాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని చేస్తున్నాయిని, వాటికి అనుబంధంగా కొనసాగుతున్న పల్లె దావఖానల పనితీరు పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారిస్తా మన్నారు. డిఎంహెచ్‌ఓ వెంట సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసరావు ఉన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం దోహదం

## జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి జిల్లా:



జిల్లాలోని కార్మిక సమస్యల పరిష్కారానికి సహాయకార్మిక అధికారి కార్యాలయం ఎంతో దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లోని ఎన్ఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన నూతన సహాయ కార్మిక అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే గండ్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో లేబర్ కార్యాలయం లేకపోవడం వల్ల 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. కార్మికుల కార్యాలయం ద్వారా కార్మికుల సమస్య పరిష్కారం అవుతాయని, దీనిపై ప్రతీ వారం రివ్యూ నిర్వహించి సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ కమిషనర్ సామ్యూల్, జాయింట్ కమిషనర్ సునీత, కార్మిక అధికారి వినోద, వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:




సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ఆదివాసీలు అణిచివేతకు గురౌతున్నారని, అనేక పోరాటాలు ఫలితంగా సాధించిన 1/70 చట్టం, పీసా చట్టం, అటవీహక్కుల చట్టం నిరాధారణకు గురౌతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలు విడనాడాలని , రాజ్యాం కల్పించిన హక్కులను రక్షించాలని కోరారు. అనంతరం ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్టికల్ 6 ప్రకారం గిరిజన ప్రాంతాలను స్వయం పాలిత ప్రాంతాలుగా గుర్తించాలని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అమర్లపూడి రాము, బండి ఆదినారాయణ, కాక వెంకటేష్, ముత్యాలరావు, నాగేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పిఓ చేతుల మీదుగా సత్కారం



దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో మండలంలోని దుర్గం గొల్లగూడెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంకంపాలెం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లును ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి మనెమ్మ, ఎపిఓ డేవిడ్ రాజు, ఎసిఎంఒ రమణయ్య, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంటలో హెల్త్ క్యాంప్



దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలో శనివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం గృహ సందర్శన చేసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

## మైండ్‌స్పార్క్ వర్క్‌షాపుకు హాజరైన ఆశ్రమ ఉపాధ్యాయులు



దమ్మపేటరూరల్,ఆగష్టు 9 ప్రభాతవార్త :

ఎడ్యుకేషనల్ ఇన్సియేటివ్స్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ లోని ఏజెన్సీ జిల్లాల్లో ఉన్న మండలాలలో గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించేందుకు బుధవారం ఐటిడిఏ ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాపుకు మండలంలోని ఆశ్రమ ఉపాధ్యాయులు విజయలక్ష్మీ,భద్రమ్మ,సబ్జెక్టు టీచర్స్, కంప్యూటర్ ల్యాబ్ ఐసిటి భావన హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఐటిడిఏ పిఓ ప్రతీక్‌జైన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మైండ్‌స్పార్క్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మైండ్‌స్పార్క్ ప్రాముఖ్యతను వివరిస్తూ గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యకు ఇది ఒక అద్భుత అవకాశం అన్నారు. దీనిని అన్ని ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్సియల్ పాఠశాలలకు విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న ఆధునిక కార్పోరేట్ విద్యావ్యవస్థలతో గిరిజన విద్యార్థుల ను పోల్చితే కంప్యూటర్ విద్యలో వెనుకంజలో ఉన్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో ఉపయోగించుకోవాలని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను కోరారు. మైండ్‌స్పార్క్ విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థులలో మెరుగైన ఆధునిక సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ వర్క్‌షాపుల వలన గిరిజన ప్రాంతాల విద్యార్థుల విద్యకు మెరుగైన విద్యాఫలితాలు సాధించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఎడ్యుకేషనల్ ఇన్సియేటివ్స్ సంస్థ ,తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ యొక్క ప్రయత్నాలు నాణ్యమైన విద్యను గిరిపుత్రులకు అందించడానికి వారి ఉజ్వల భవిష్యత్తుకోసం శక్తివంతంగా తోడ్పాటునందిస్తాయన్నారు. కార్యక్రమంలో డిడి మనెమ్మ,ఖమ్మం డిడి క్రిష్ణ నాయక్, రమనయ్య ,రాములు, ఎటిడివోలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 17 పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్స్,కంప్యూటర్ ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగొల్లగూడెం హెచ్‌ఎం ను సత్కరించిన ఐటిడిఏ పివో ప్రతీక్‌జైన్



దమ్మపేటరూరల్,ఆగష్టు 9 ప్రభాతవార్త :

మండలపరిదిలోని దుర్గం గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె.విజయలక్ష్మిని భద్రాచలం ఐటిడిఏ పివో ప్రతీక్‌జైన్ శాలువాతో సత్కరించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటిడిఏ కార్యాలయం గిరిభవన్ లో జరిగిన ఆదివాసీ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా హెచ్ ఎం ను సత్కరించారు. గత విద్యాసంవత్సరంలో పదవతరగతి గిరిజన విద్యార్థినిలను వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసినందుకు గాను విజయలక్ష్మికి గౌరవ సత్కారం లభించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ కాలంలో కూడా ఆశ్రమ పాఠశాలల్లో మెరుగైన విద్యాప్రమాణాలు పొందాలని పివో కోరారు.కార్యక్రమంలో ఎపివో డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ,తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## ముందస్తు జాగ్రత్తతో కోల్ ట్రాన్స్‌పోర్టు పటిష్టపరచాలి

-మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(సీహెచ్‌పీ) సీహెచ్ నవీన్ కుమార్



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 ః

ముందస్తు జాగ్రత్తలతో కోల్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థను పటిష్టపరచాలని జీఎం(సీహెచ్‌పీ) సీహెచ్ నవీన్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి పర్యటించారు. తొలుత కేసీహెచ్‌పీని సందర్శించి కోల్ ట్రాన్స్‌పోర్టు ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి బ్రేక్‌డౌన్ లేకుండా వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా డిమాండ్ తగిన విధంగా కోల్ ట్రాన్స్‌పోర్టు సకాలంలో చేయాలన్నారు. ఎక్కువ స్థాయిలో రైల్వే, రోడ్డు మార్గం గుండా రవాణ చేసేందుకు యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అనంతరం పీకే ఓసీ-4, మణుగూరు ఓసీలను సందర్శించి ఆయా గనుల వద్ద బెల్ట్ సిస్టమ్ ద్వారా బొగ్గు సరఫరా జరుగుతున్న విధానం, బొగ్గు లోడింగ్ సిస్టమ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, ఎం.నర్సి రెడ్డి, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, ఎస్.రమేష్, వీరభద్రుడు, మధునాయక్, నిరంజన్, కేశవరావు, అనురాధ, జె.శ్రీనివాసరావు, బాబుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో, బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ ముజాహిద్ అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు గుర్తింపు కార్డుల అంశంపై చర్చించారు.

## ఆదివాసీలకు స్వయం నిర్ణయాధికారం కల్పించాలి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:



రాజ్యాంగంలోని ఆర్టికల్ 6 ప్రకారం గిరిజన ప్రాంతాలను స్వయం పాలిత ప్రాంతాలుగా గుర్తించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కంగాల కల్లయ్య, ధర్మల రాములు, కుంజా అర్జునరావు, గొంది లక్ష్మణరావు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని మొరంపల్లి బంజర, వేపల గడ్డ, ఉప్పుసాక, పోలవరం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్ట విజయ గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మొరంపల్లి బంజరు శివారు నందు ప్రధాని రహదారిలో ఐఎన్టియుసి నాయకులు మారు వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు హాజరయ్యారు. తులత ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేసే కొమరం భీమ్‌కు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాధికారం రాజ్యాంగబద్ధమైన పోడు భూముల హక్కులు, రిజర్వేషన్ పరంగా తమకు రావలసిన ఉపాధి ఉద్యోగ అవకాశాలపై పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు మార వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచులు తాటి వీరాంజనేయులు, పాయం వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి నవోదయ ప్రవేశ పరీక్షకు ఆగస్టు 10 చివరి తేదీ

సారపాక ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయాల్లో 2024-2025 విద్యా సంవత్సరానికిగాను ఆరవ తరగతి ప్రవేశానికి జరిగే పరీక్ష కోసం ఆగస్టు 10, 2023 చివరి తేదీ కనుక ప్రభుత్వ, ప్రైవేట్ గుర్తింపు పొందిన స్కూల్‌లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్‌లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పూర్తి వివరాలకు 9866283566 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## అంబులెన్స్ సర్వీసులు పెంచాలి

**-కనుబుద్ది దేవా**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో విస్తీర్ణంలో అతిపెద్దదైన దుమ్ముగూడెం మండలానికి అంబులెన్స్ సర్వీసులు పెంచాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కనుబుద్ది దేవా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతిపెద్దదైన దుమ్ముగూడెం మండలానికి ఒక్క అంబులెన్స్ మాత్రమే ఉందని, ఏజెన్సీలోని అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయాల్లో అంబులెన్స్‌లు అందుబాటులో ఉండడం లేదని ఏజెన్సీ వాసుల బాధలను దృష్టిలో పెట్టుకుని దుమ్ముగూడెం మండలంలో రెండు అంబులెన్స్ సర్వీసులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల దుమ్ముగూడెం మండలానికి ఒక నూతన అంబులెన్స్ సర్వీసు వచ్చిందని, ఒక్క అంబులెన్స్ సరిపోదని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని మూడు పీహెచ్‌సీలు ఉన్నాయని, కనీసం రెండు అంబులెన్స్‌లను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆదివాసులకు స్వయం పాలిత గోండ్వాన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

భద్రాచలంక్రైం ప్రభాతవార్త:



భద్రాచలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఉద్దేశించి ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులను కాలా రాస్తున్న జీవో నెంబర్ 3,1/70 చట్టం, పీసా చట్టం అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్పు రాని యెడల ఆదివాసులకు స్వయం పాలిత రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడమే ఉత్తమ మార్గమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ, రాష్ట్ర కార్యదర్శి బంగారు వెంకటేశ్వర్లు, ఉమ్మల దుర్గరెడ్డి, ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, కనతి రామకృష్ణ, నూపా అనిల్, కాక రాజు, సాయం ప్రసాదు, పాండా కిరణ్, ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ నాయకులు పెనుబల్లి శేఖర్, వినోద్‌కుమార్, శివప్రసాద్, ఉయిక శంకర్, ముర్రం వీరభద్రం, కుంజ రమాదేవి, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి గ్రామంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్.వెంకటేశ్వర్లు (50) బుధవారం అకస్మాత్తుగా గుండెపోటుగా రావడంతో మృతిచెందాడు. బుధవారం ఉదయం భద్రాచలం నుండి కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు వెళ్ళుటకు సన్నద్ధమవుతుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబసభ్యులు తీసుకు వెళ్ళారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో ఆయన మృతిచెందాడు.

**-వెంకటేశ్వర్లు మృతి బాధాకరం ..టీపీటీఎఫ్**

కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్.వెంకటేశ్వర్లు అకస్మిక మృతి పట్ల టీపీటీఎఫ్ జిల్లా కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. మృతిచెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి టీపీటీఎఫ్ అండగా ఉంటుందని, జిల్లా అధ్యక్షుడు బీ.రాజు, దుమ్ముగూడెం మండల జనరల్ సెక్రటరి బీ.రవి, మండల కార్యదర్శి ఎల్.భాస్కర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుడి మృతిపట్ల పాఠశాల హెచ్.ఎం.మోతీరుతో పాటు తోటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:



ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డా.ఉషారాణి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామప్రజలతో మాట్లాడుతూ .. ఆయుర్వేద వైద్యంలో ఎన్నో రోగాలకు చికిత్సలు నిర్వహిస్తున్నామని, ఆయుర్వేదం పట్ల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పారా మెడికల్ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంపై ప్రజల్లో అయోమయం

**-డిసిసీ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఖాన్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ గృహలక్ష్మీ పథకం దరఖాస్తు కోసం ప్రజలు పడుతున్న అవస్థపై స్పందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గృహలక్ష్మీ పథకం సమాచారం పూర్తిస్థాయిలో ప్రజలకు చేరలేదని, ఆ నోట ఈ నోట తెలుసుకుని ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారని అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు కావలసిన నియామక పత్రలలో తీసుకోవాలంటే 15 రోజులు వ్యవధి పడుతుందని, కానీ 10వ తేదీలో గడువు ముగుస్తుందని తెలియడంతో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారు. గృహలక్ష్మీ పథకం యొక్క సమాచార్ని పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేసి, గడువు తేదీని పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యుఎస్‌పిసి మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో విద్యారంగం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమునకు ఉమ్మడి ఉపాధ్యాయ ఉద్యమాలే శరణ్యమని, ప్రస్తుతం మనం అనుభవిస్తున్న రాయితీలు, సౌకర్యాలు, సౌలభ్యాలు ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి పోరాటాలు నిర్వహించడం ద్వారానే సాధించుకున్నవేనని యుఎస్‌పిసి రాష్ట్ర నాయకులు, టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యా దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భద్రాచలంలో టిపిటిఎఫ్, యుటిఎఫ్, ఏపీఎఫ్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో యుఎస్పిసి మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో మునిగడప రామాచారి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల 35 సమస్యలపై ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో జరిగే నిరసనలను అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు జె.శ్రీనివాస్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు, మండల బాధ్యులు బాబురావు, ఏటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.జయబాబు, కార్యదర్శి పి.శేఖర్, పాఠశాల ఇన్చార్జి, ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సమ్మెలో మధ్యాహ్నభోజన కార్మికులు

**-నేడు కలెక్టరేట్ ముట్టడికి సన్నాహం**

మధిరటౌన్,ఆగస్టు9(ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్నభోజన కార్మికులు బుధవారం నుండి సమ్మెబాటపట్టారు. ముందుగా అధికారులకు నోటీస్ ఇచ్చిన క్రమంలో బుధవారం నుండి ఈనెల 11వరకు వంటను నిలుపుదల చేయనున్నట్లు వారు తెలిపారు. ఈమేరకు ఎంపిడివో కార్యాలయం ఎదుట మండల పరిధిలోని కార్మికులు నిరసనదీక్షలను చేపట్టారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్రకమిటి సభ్యులు శీలంసర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం వలన సమ్మెచేయాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. నిరసన కార్యక్రమాలలో బాగంగా గురువారం కలెక్టరేట్‌కార్యాలయ ముట్టడిని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వీరి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో మండల పరిధిలోని మధ్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.






## గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలి

**సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం డిమాండ్**

ముదిగొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త :

గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువు ఈ నెలాఖరు వరకు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మీ పథకంకు దరఖాస్తు చేసుకునేందుకు 3రోజులు గడువు ఇవ్వటం వల్ల దరఖాస్తు చేసుకునేందుకు 3రోజులు గడువు ఇవ్వటం వల్ల దరఖాస్తులు అయోమయానికి గురౌతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదాయ నివాస ధృవీకరణ పత్రాలు తీసుకోవడంలో ఆలస్యం అవుతున్నందున ఈ నెలాఖరు వరకు దరఖాస్తుల గడువు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఐ ధర్నా

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 9




ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోశన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావులు మాట్లాడుతూ మద్యం, లైసెన్సు దరఖాస్తు గడవు 16 రోజులు, గృహలక్ష్మి దరఖాస్తు గడువు మూడు రోజులేనా,, ఇదేమిటని ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. దరఖాస్తు గడువు పెంచడంతో పాటు నియోజకవర్గానికి 5వేల ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, వృద్ధులకు, వికలాంగులకు, పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి గృహలక్ష్మిలో కేటాయింపులు జరపాలన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ పూనం చందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి ఆర్డీఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, అకెన పవన్, మండల నాయకులు తోటపల్లి ఆనందరావు, బుర్రి నాగేశ్వరరావు, యంగల పెద్దరమేష్, వంగాల కృష్ణ వంగాల నరసింహా, యంగల కృష్ణవేణి, నాయుడు రంగమ్మ, బుర్రి రేణుక, బుర్రి మాధవి, ఎఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల చరణ్, ఎఐవైఎఫ్ నాయకులు యంగల రాములు, యంగల ముత్తయనయ తదిరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోండి

**విచారణ సమయానికి సర్టిఫికెట్లు జత చేయవచ్చు : తహశీల్దార్**

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 9

మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల ప్రజలు గృహలక్ష్మి లబ్దిదారులు తమ దరఖాస్తులు ఈనెల 10 వరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తహశీల్దార్ పూనం చందర్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుకు జతపరచవలసిన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఇంటి నివాస ధృవీకరణ పత్రం విచారణ సమయానికి అందజేయవచ్చునని తెలిపారు. లబ్దిదారులు ఆధైర్యపడకుండా దరఖాస్తు మాత్రమే స్థానిక కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## ఏడీపీఆర్‌వోగా బాధ్యతలు చేపట్టిన ఎండీ అజ్గర్ హుస్సేన్

కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

సహ పౌర సంబంధాల అధికారిగా ఎండీ అజ్గర్ హుస్సేన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. హన్మకొండ డీపీఆర్‌వో కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న అజ్గర్ హుస్సేన్‌కు సహాయ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ఆర్‌జేడీ డీఎస్ జగన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు.

## మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



ఈ నెల 12న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధాన బాధ్యులు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబందించిన పెండింగ్‌లో ఉన్నటువంటి పలు సమస్యలు న్యాయవరమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో చేపట్టే మహాదర్నాకు సంబందించిన వాల్‌పోస్టర్లు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూఎస్‌పిసి ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు ఉపాధ్యాయ ఉద్యోగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. నూతన పీఆర్సి ఏర్పాటు పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించాలన్నారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు. ఇందుకోసం చేపట్టే ధర్నాలో అందరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు సరళ, పాపమ్మ, జ్యోతి, యాకయ్య, ఇంద్రయ్య, కట్టస్వామి, కొమురయ్య, రవి, ఉమాశంకర్, వెంకటయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పలువురి సహకారం

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలకు పలువురు అండగా నిలిచారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో రాములవీరస్వామి అనే వృద్దుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు గ్రామంలోని ముదిరాజ్ సంఘ బాధ్యులు ముందుకు వచ్చారు. తమవంతుగా వారి కుటుంబానికి రూ.5800 అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ కుల పెద్దలు ముత్యం యాకయ్య, బోనగిరి నర్సయ్య, దొని రామచంద్రు, బోనగిరి సారయ్య, పెద్దమ్మల రాజేందర్, సతీష్, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేటలో జట్టబోయిన పైడి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు మాజీ ఎంపిపి జక్క అశోక్, బిఆర్ఎస్ మండల యువనాయకులు కంది కృష్ణచైతన్య, గ్రామ సర్పంచ్‌తో కలిసి మొత్తం రెండు క్వింటాళ్ల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కంది కృష్ణచైతన్య, పింగిలి అశోక్‌రెడ్డి, సురేష్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. కాగా నెంబర్ వన్ కాలనీలో కూస రవీందర్ ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఇందులో సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, నర్మెట్ట సాంబయ్య, బర్ల దేవదాసు, బారపాక నవీన్, నర్సింగరావు, పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తప్పవు : ఎస్సై నరేష్

ముదిగొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త :

మండలంలోని గత కొంత కాలంగా అడ్డు అదుపు లేకుండా ఇసుసు అక్రమ రవాణాలు కొనసాగుతున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణ రావడంతో మండలాధికారులు ఎట్టకేలకు స్పందించారు. బుధవారం మండల తహశీల్దార్ రామారావు, ముదిగొండ ఎస్సై గజ్జల నరేష్ పెద్దమండవ మున్నేరును పరిశీలించి అక్రమంగా ఇసుక రవాణా చేయకుండా మున్నేరు వద్ద జేసీబీతో గాడిని తీయించారు. ఇసుక అక్రమంగా రవాణా చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దమండవ, గంధసిరి, మున్నేరు నుండి ఇసుక రవాణా చేయడానికి ఎటువంటి అనుమతులు లేవని తహశీల్దార్ రామారావు తెలిపారు.

## పురుగుల మందు తాగి మృతి

ముదిగొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త :

మండలంలోని మాదాపురం గ్రామంలో బోయిన నాగరాజు (32) అనే వ్యక్తి మద్యానికి బానిసై మంగళవారం ఇంటికి వచ్చే దారి మధ్యలో పురుగుల మందు తాగి ఇంటికాడ వాంతులు చేసుకుంటుండగా పురుగుల మందు వాసన రావడంతో అది గమనించిన నాగరాజు తండ్రి ఏమైందిరా...? పురుగులు మందు వాసన వస్తుందని అడగ్గా మందు తాగానని చెప్పడంతో హుటాహుటిన ఖమ్మం హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఈ ఘటనపై మృతుడు తండ్రి మల్లయ్య ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## గద్దర్ మరణం తీరని లోటు

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 9



ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం తీరని లోటని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు అన్నారు. బుధవారం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, కర్నాటి రామకోటేశ్వరరావులు మాట్లాడుతూ పాడుస్తున్న పొద్దు మూగబో యిందని దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. గద్దర్ పాటలతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని అన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు.

## ఎస్ఐ పోస్టు సాధించిన ఖాదర్‌పాషాకు సన్మానం

ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 9

రావినూతల గ్రామానికి చెందిన షేక్ కరీం, మీరబీల తనయుడు షేక్ ఖాదర్ పాషా ఎస్ఐ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలిదుర్గారావు, జడ్పిటిసి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్‌లు ఖాదర్‌పాషాను ఘనంగా సన్మానించారు. యువత ఖాదర్‌పాషాను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదవి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని సూచించారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*

లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు 15 గొడుగులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ పాల్గొని ఈ గొడుగులను అందజేశారు. సుమారు 200 పైగా దేశాల్లో సేవలు అందించడం, ప్రకృతి వైపరీత్యాలు అప్పుడుగాని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కానీ, ఎక్కడ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అవసరం ఉన్న లయన్స్ క్లబ్ సొంత కుటుంబ సభ్యులు లాగా ఆదుకోవడం అనేక వైద్య శిబిరాలు, ఏర్పాటు చేయడం లయన్స్‌కే చెందుతుందని ఈ సందర్భంగా అన్నారు. 15 మంది వీధి వ్యాపారులకు లయన్స్ క్లబ్ లోగో ఉన్న పెద్ద గొడుగులను డీఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. మొరిశెట్టి మోహన్‌రావు, ఆముదాల వెంకట నర్సయ్యలను సన్మానించారు. షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లగడపాటి రమేష్, చెరుకు శ్రీనివాస్, మన్నెం జవహర్‌రెడ్డి, మోహన్‌రావు, ఆముదాల వెంకట్ నర్సయ్య, మోహన్‌రావు, పల్లపోతు శ్రీనివాస్, కూరా శ్రీధర్, కోనేరు నాగేశ్వరరావు, శ్రీధర్‌రావు, కొయ్యడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## గృహలక్ష్మీ దరఖాస్తు గడువును పొడిగించాలి : వెంకటేశ్వర్లు

*జూలూరుపాడు, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



గృహలక్ష్మీ ధరఖాస్తు గడువును పొడిగించాలని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు గృహలక్ష్మీ పథకం అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకానికి గడువుని పెంచాలని అన్నారు. నూతన రేషన్ కార్డులు మంజూరులో ప్రభుత్వం వైఫలనయం చెందిందని, గతంలో రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ గృహలక్ష్మీ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించాలని అన్నారు. కేవలం రెండు మూడు రోజులో కులం, ఆదాయం, ఇతర పత్రాలు సమకూర్చుకోవడం అసాధ్యమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ నెల చివరి వరకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి చాంద్‌పాషా, సిరిపురపు వెంకటేశ్వర్లు, పగడాల అఖిల్, పసుపులేటి పవన్‌లు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నేతలపై దాడిచేసి, దురుసగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

*జూలూరుపాడు, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నేడు ఛలో సచివాలయ కార్యక్రమం చేపట్టిన ఏఐఎస్ఎఫ్ నేతలపై దాడి చేసి దురుసగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగంపై కనబరుస్తుందని సవతి తల్లి ప్రేమని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, ఉంటే రాష్ట్ర బడ్జెట్‌లో అధిక శాతం నిధులు విద్యారంగానికి ఎందుకు కేటాయించడం లేదో స్పష్టం చేయాలన్నారు. దుర్భాషలాడిన డీసీసీ వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూతన మద్యం దుకాణాలకు 8 ధరఖాస్తులు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో 8 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య అన్నారు. జాయింట్ కమీషనర్ సురేష్ రాథోడ్, ఖమ్మం డీసీ జనార్ధన్‌రెడ్డి, గణేష్‌లు ధరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం జాయింట్ కమిషనర్ ధరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన అంశాలపై జిల్లా ఈఎస్, ఏఈఎస్, ఎస్‌హెచ్‌వోలతో సమీక్షించారు. 4వ తేదీ నుంచి ఈ రోజు వరకు మొత్తం 33 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.

## గృహలక్ష్మి పథకానికి గడువు పొడిగించాలి

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*



గృహలక్ష్మి పథకానికి దరాఖాస్తు చేసుకోవడానికి గడువు తేదీని పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన మూడు రోజులలో దరఖాస్తు ప్రక్రియ సాధ్యం కాదని,పదిరోజులుగా మండలానికి తహశీల్దార్ లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని,కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు లేకుండా ఎలా దరఖాస్తు చేస్తారని ప్రశ్నించారు.పేదప్రజలు వానాకాలం వరినాట్లలో తీరికలేకుండా వున్నారని,స్వంత ఇంటిస్థలాలు లేని పేదలు అనేకమంది వున్నారని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.కేవలం అధికారపార్టీ వాళ్ళకే గృహలక్ష్మి పథకం వర్తింపజేయకుండా,గ్రామసభలు నిర్వహించి అసలైన లబ్ధిదారులను గుర్తించాలని కోరారు.

## హెడ్డాఫీస్‌లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*



సింగరేని ప్రధాన కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. జీఎం (సీపీపీ) జక్కం రమేష్, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ బసవయ్య, జీఎం పర్సనల్ హనుమంతరావు, జీఎం ట్రాన్స్‌పోర్టు జగన్ మోహన్‌రావు, ఎస్టీ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రావు, జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఆదివాసీ జనాభా హకునకల పరిరక్షణ, పురోగతి కోసం ప్రతీ ఏడాది ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, పర్యావరణ పరిరక్షణ లాంటి అంతర్జాతీయ అంశాల మెరుగుదల కోసం ఆదివాసీలు చేస్తున్న కృషికి గుర్తింపుగా కూడా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకోనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ ఆఫీసర్ హాతీరాం, చీఫ్ కవితా నాయుడు, హానరరీ సెక్రటరీ మాధవ్ నాయక్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, డీజీఎం పర్సనల్ అజయ్‌కుమార్, డీవైపీఎం తిరుపతి, సుశీల్ కుమార్, శివకుమార్, జీకే కిరణ్‌కుమార్, అధికారులు, ఎస్టీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేసేంత వరకు ఉద్యమం ఆగదు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*

గత 15 సంవత్సరాలుగా ఏఎన్‌ఎంలో రెండవ ఏఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న వారందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడారు. 32 రికార్డులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ చేస్తూ ప్రభుత్వ టార్గెట్లను అన్నింటినీ పూర్తి చేస్తున్నారని, కానీ ప్రభుత్వం వీరు చేసునతన్న శ్రమకు పరీక్షలు లేకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సజ్జు బేగం, బానోత్ ప్రియాంక, బాలనాగమ్మ, పార్వతి, వెంకటమ్మ, ఇందిర పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌కు మౌలిక సదుపాయాలు కల్పించాలి

*కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:*




సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం కమ్యూనిటీ హాల్ గతంలో నిర్మించడం జరిగింది. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమైంది. కానీ ఇంకా కొన్ని వసతుల కొరత ఉన్నందున జీఎం ఆఫీస్‌లో ఏరియా జీఎం శాలెంరాజును కలిసి మెమోరాండం అందజేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ వినతి పత్రాన్ని అందించారు. డైనింగ్ హాల్ చుట్టూ పెనినసంగ్ లేక శుభకార్యాలు చేయాలంటే జంతువులు, కోతులుతో ఇబ్బంది అవుతుందని, చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలని, అలాగే వాష్ బేషన్స్ ఏర్పాటు చేయాలని, సీలింగ్ ఫ్యాన్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ గ్రౌండ్ నందు స్టేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## గృహలక్ష్మి పథకానికి 10లక్షల రూపాయలు కేటాయించాలి

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*

గృహలక్ష్మి పథకం గడువు పెంచాలని,ఇంటి నిర్మాణానికి 10లక్షల రూపాయలు కేటాయించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ మండల ఆర్గనైజర్ జీవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తహవీల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేకమంది పేదలకు స్వంత స్థలం వున్నవాళ్లకు సరైన ఇండ్లులేవని,వారికి ఇండ్లు కట్టుకునే ఆర్థికస్థోమత లేదని,స్వంత స్థలం లేని వారున్నారని,వ్యవసాయ సీజన్ కావడంతో పనులకు వెళ్తున్నారని,పథకానికి గడువు పెంచి స్థలం లేనివారికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోళ్ళ వెంకటేశ్వర్లు,కురసం చిట్టెమ్మ,ఇర్పా రమాదేవి,మడకం నాగమణి,వట్టం ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసులను గుండెల్లో పెట్టుకునేది బీఎస్పీనే

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**



పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త: ప్రపంచ చరిత్ర గమనంలో అంతర్భాగం ఆదివాసీల జీవితమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాల్వంచ బస్టాండ్ వద్ద ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూ ఉన్నాయని అన్నారు. అడవిని, ప్రకృతిని, ప్రకృతి నుంచి వారసత్వంగా వచ్చే సంపదలను కాపాడటంలో ఆదివాసీ సమాజం తరతరాలుగా ఒత్తిళ్లను వేదింపులను తట్టుకొని నిలబడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, కాటబోయిన వసుంధర, ఏడెల్లి మార్తమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 5 వేల బైక్‌లతో భారీ ర్యాలీతో వనమాకు ఘన స్వాగతం

**- నాయకులగూడెం నుంచి భారీ బైక్ ర్యాలీ**



కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త: నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వస్తున్న సందర్భంగా గురువారం 5 వేల బైక్‌లతో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలకనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు చెప్పున్నారు. సుజాతనగర్ మండల సరిహద్దు నాయకులగూడెం వద్దే నుంచి భారీ ర్యాలీ ప్రారంభం కానుందని, వేలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, వనమా అభిమానులు హాజరవుతారని తెలిపారు. సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం పట్టణం, లక్ష్మీదేవిపల్లి మండలాలను తాకుతూ మార్కెట్‌యార్డు వరకు ర్యాలీ ఉంటుంది. కొత్తగూడెం నియోజకవవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు సంబురాలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 200 మంది కళాకారులు నృత్యాలు చేస్తూ భారీ రానయలీలతో పాల్గొంటారు. టాప్‌లేని జీపులో వనమా అందరికీ అభివాదం చేయనున్నారు.

## క్విట్ ఇండియా టుడే సంబురాలు

చుంచుపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



మండలంలోని ఎన్‌కేనగర్ పంచాయతీలో ఆజాదికా అమృత్ మహోత్సవం ముగింపు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు మేరమాటి... మేరా దేశ్ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు, మాజీ సైనీకుల, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన కుటుంబాలకు పౌర సన్మానం చేశారు. ప్రముఖ స్వతంత్ర్య సమరయోధులైన సుదర్శన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కుమార్తె ఆకుల రమాదేవి, ఆకుల గోవిందరావు దంపతులకు, తమ్మిశెట్టి రాములు కుమారుడు వెంకటరామారావు, మాజీ సైనిక్ ఉద్యోగి ఉపేందర్‌రావు, మాడపాటి సక్కుబాయిలను సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఎడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, ఆకుల నాగేశ్వరరావు గౌడ్, కోనేరు నాగేశ్వరరావు, నరేంద్రబాబు, రాయుడు నాగేశ్వరరావు, వేణువాసరావులు పాల్గొన్నారు.

## ఎంపీపీకి ఘన సన్మానం



చుంచుపల్లి, ఆగస్టు 9 - ప్రభాతవార్త: పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఐదవ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, ఆమె భర్తను ఘనంగా సన్మానించారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం పక్షాన అభినందనలు తెలిపారు. మల్లారపు రాజేష్, వెంకట్; నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## తన్నీరు సేవలు మరువలేనివి

చంద్రుగొండ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



చంద్రుగొండ ఉప తపాల కార్యాలయం పరిధిలోని తిప్పనపల్లి సహాయ బ్రాంచి పోస్టుమాస్టర్ తన్నీరు వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని కొత్తగూడెం అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. తపాలా శాఖలో 45 ఏళ్లు పనిచేసి బుధవారం పదవీ విరమణ పొందిన తన్నీరు వెంకటేశ్శ్వరరావుని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్ రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజు, పట్టాభిరామయ్య, మౌలాలి, ఎం.వెంకటేశ్వరరావు, గిరిశంకర్, సత్యనారాయణ, మణి, అవినాష్, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను



## ఖచ్చితంగా అమలు చేయాలి

చంద్రుగొండ, ఆగస్టు 9 - ప్రభాతవార్త: గ్రామీణ తపాలా ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన కమలేష్, చంద్ర కమిటీ సిఫార్సులను ఖచ్చితంగా అమలు చేయాలని ఏఐజీడీఎస్ రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.పట్టాభిరామయ్యలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చంద్రుగొండలో బుధవారం వారు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. గ్రూపు బీమా, గ్రాట్యుటీ రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. జీడీఎస్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు ఈ నెల పదో తేదీన దేశవ్యాప్తంగా అన్ని డివిజన్ ఆఫీసుల ముందు ధర్నా, సెప్టెంబర్ 12న దేశవ్యాప్తంగా అన్ని సర్కిల్ కార్యాలయాల ఎదుట ఒక్కరోజు నిరాహార దీక్ష, అక్టోబర్ 4న దేశవ్యాప్తంగాఒక్కరోజు సమ్మె , డిసెంబర్ ఐదు నుంచి నిరవదిక సమ్మె చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మౌలాలి, కొత్తగూడెం బ్రాచి కార్యదర్శి వెంకటేశ్వరరావు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## పొంగులేటిని కలిసి గద్దల రమేష్



పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త: తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బుధవారం కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెంలో రైల్వే స్టేషన్ ఎదురుగా లేపాక్షి హోటల్ రోడ్డు శ్రీ సీతారామ జనరిక్ మందుల షాపు ఓపెనింగ్‌కు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకఉలు రవి,పవన్, ప్రసాద్, జోషి పాల్గొన్నారు.

## కొమరంభీంకు ఘన నివాళి

పాల్వంచ, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాల్వంచ బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న కొమరం భీం విగ్రహానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు అంతరించిపోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్య రాజ్యసమితి చర్యలు చేపట్టిందని, ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని, 1994లో ప్రకటించిందని, 1997లో గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులను కల్పిస్తూ ప్రపంచ దేశాల ప్రతినిధులను తీర్మానానికి ఆహ్వానించిందని అన్నారను. తెలంగాణలో చాలా వరకు ఆదివాసీలు ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఆదివాసీలకు అన్యాయం చేస్తుందని, అమాయక ఆదివాసీలు పోడు చేసుకొని వ్యవసాయం చేస్తుంటే వారిపై దాడులు చేయిసూనత వారిని హింసిస్తుందని, ఇకనైనా ఆదివాసీల హక్కులపై అందరం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, గద్దల రమేష్, కొండం వెంకన్న గౌడ్, చాంద్‌పాషా, చారీ, సూర్య కిరణ్, యమ్మన భానుతేజ, లోగాని మురళి పాల్గొన్నారు.

## కొదమసింహంకు ఘన సన్మానం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త: రైల్వేలైన్ పోరాట కమిటీ నాయకుడు, కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ అధ్యక్షుడు కొదమసింహం పాండురంగాచార్యులు జన్మదిన వేడుకలను ఘనంగా నఇర్వహించారు. ఆయనకు పూలమలలు వేసి సన్మానించి శాలువ కప్పి అభినందనలు తెలిపారు. కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, బీమా శ్రీధర్, పవన్ కల్యాణ్, సుమన్, చైతన్య, రాజేష్, సంతోష్, తులసీరాం, చంద్రశేఖర్, వినోద్, సోనీ, గణేష్, జగన్ హీరామణి, హజీరాం, కొండ గనేష్, సతీస్ యాదవ్, సమ్మయ్య, హాతీరాంలు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి అందేనా..?

**పథకం కోసం మీసేవ కేంద్రాల వద్ద బారులు**

**భూమి, కుల, నివాస పత్రాలు తప్పనిసరి**

**పత్రాలు లేక చాలామంది దూరం**




**కరకగూడెం, ప్రభాతవార్త:**
నిరుపేదలు తమసొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.3 లక్షలు సాయం చేస్తుంది. గృహలక్ష్మి పేరుతో ఈ పథకాన్ని తెరపైకి తెచ్చారు. పేదలకు లబ్దిచేకూర్చాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకంతో మండలంలోని గృహిణీలకు ఇబ్బందులు తప్పడం లేదు. దరఖాస్తు చేసకోవడానికి రెండు రోజులు సమయం ఉందని అయితే ఈ దఫా దరఖాస్తు చేసుకోకపోతే ఇక ఇల్లు రాదేమోనని ఈ పథకానికి ఇటీవల మంజూర్ చేసిన కుల, ఆదాయ, దృవీకరణ పత్రాలు కావాలని షరతులు ప్రభుత్వం పెట్టడంతో చాలామంది మండల ప్రజలకు ఇప్పటివరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పేరుమీదనే కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు కలిగి ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన పత్రాలను అధికారులు ససేమీర అనడంతో చేసిది ఏమీలేక జనాలు మీసేవ కేంద్రాల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పడిగాపులు కాసస్తున్నారు. రేగళ్ల, పడిగాపురం, వీరాపురం గొల్లగూడెం, కొత్తగూడెం గ్రామాలకు చెందిన మహిళలు చంటి పిల్లలతో ఇబ్బందులు పడటం జరుగుతుంది. మండలంలోని కరకగూడెం, అనంతారం, సమత్‌భట్టిపల్లి ఉన్న మీసేవా కేంద్రాల్లో అరా కొరా సిబ్బంది ఉండటంతో దృవపత్రాలు జారీచేయడంలో ఇబ్బందులు తప్పడం లేదు. రాజకీయ నాయకులు, పలుకుబడి ఉన్న నాయకులకే దృవీకరణ పత్రాలు జారీచేయడం జరుగుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండల స్థాయిధికారులు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వక పోవడంతో ప్రజలు అయోమయంలో పడ్డారు. కుల, ఆదాయ, నివాస దృవీకరణ పత్రాలకు 100 రూపాయల నుంచి 200 రూపాయలవరకు దండుకోవడం జరుగుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేయడం జరుగుతుంది, కరకగూడెం పూర్తిఏజన్సీ మండలం కావాటంవలన మండలంలోనిచాలా గ్రామాల్లో పక్కా ఇళ్లలేని పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ఎప్పుడు ప్రారంభిస్తుందోనని మండలంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు కళ్లు కాయలుకాసేలా ఎదురు చూడటం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకానికి ఇలా 2,3 రోజులు మాత్రమే సమయం ఇవ్వడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని పలువురు మహిళలు ఆవేధన వ్యక్తం చేశారు.



## అదనపు కలెక్టర్, డీపీవోలు విస్తృత పర్యటన

**చుంచుపల్లి, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**
మండలంలో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.మధుసూధన్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్‌లు పర్యటించారు. విద్యానగర్, వెంకటేశ్వరకాలనీ, పెనుబల్లి గ్రామ పంచాయతీలను తిరిగి అక్కడ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరుగుతున్నటువంటి శానిటేషన్ పనులు మోరీలు పోడిక తీయు విధానాన్ని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వదులుట, గ్రామంలో బ్లీచింగ్ చల్లించే విధానాన్ని, ఫాగింగ్ చేస్తున్న విధానాన్ని, డంపింగ్ షెడ్లు, క్రిమిటోరియాలు, నర్సరీలు తదితర వాటిని పరిశీలించారు. పలు సూచనలు చేశారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో వానిటేషన్ పనులు నిర్వహించాలని అన్నారు. ప్రతీ రోజు సాయంత్రం తప్పనిసరిగా ఫాగింగ్ నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు లలిత, అరుణ, ఉపేందర్, ఎంసీహెచ్ రఘు, బొంతు బాబురావు, వసంత, కుర్రా కార్తీక్, సీనియర్ పంచాయతీ సెక్రటరీ చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటిపద్మ అధ్యక్షతన జిల్లా ఇన్‌కం ట్యాక్స్ ఆఫీసర్ పోడియం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము చౌదరి, నాగా సీతారాములు పాల్గొని ఆదివాసీ పోరాట వీరుడు కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు చింతా నాగమణి, తాటి బాలకృష్ణ, వార్డు మెంబర్లు వంక పాపమ్మ, తాటి అనీత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరపున తగు సదుపాయాలను కల్పిస్తాం

**- డీవైఎస్‌వో పరంధామరెడ్డి**

**కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**
జిల్లా ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి కేవలం ఇంచార్జి డీవైఎస్‌వోలతో కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడు జిల్లాకు క్రీడల్లో అనుభవం ఉన్న అధికారిని పూరినతస్థాయి డీవైఎస్‌వోగా నియమించడం పట్ల జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి జిల్లా యువజన, క్రీడల అధికారిగా బాధ్యతలు చేపట్టిన పరంధామరెడ్డిని జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ... జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరపున జిల్లాలో క్రీడాకారులకు శిక్షణలకు కావాల్సిన తగు సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని, క్రీడా సంఘాల ప్రతినిధులు, శిక్షకులు, బాలబా లికలను, యువతీ యువకులను, క్రమశిక్షణతో శిక్షణ ఇచ్చి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దే విధం గా కృషి చేయాలని, త్వరలోనే జిల్లాలోని క్రీడాకా రులను శిక్షణ శిబిరాలను కూడా సందర్శిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు కాశీహుస్సేన్, ఆదినారాయణ, మట్టపర్తి రమేష్, మొగిలి, స్వాతిముత్యం, శ్రీధర్, వెంకటనారాయణ, హనుమంతరాజు

## కొత్తగూడెంలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**- నంబర్ ప్లేట్లు లేని వంద వాహనాలను సీజ్ చేసిన ట్రాఫిక్ పోలీసులు - డీఎస్పీ రెహమాన్**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**



తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల ప్రకారం బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో డీఎస్పీ రెహమాన్ సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్సై నరేష్ తమ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తగూడెం ప్రధాన సెంటర్‌లో ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి కొదరు వాహనదారులు యధేచ్ఛగా రోడ్లపైకి ద్విచక్ర వాహణాలు నడుపుతున్నారని నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలను సుమారు వంద వాహనాలను పట్టుకొని ముందస్తు హెచ్చరికగా కొత్తగూడెం డీఎస్పీ ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రత్యేక కౌనినసలింగ్ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ... కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తామన్నారు. వాహనదారులు నిబంధనలను అనుసరించి నడపాలని ప్రత్యేకంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. చట్టం ముందు అందరూ సమానులే అని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసి సుమారు రూ.2 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంంలో కొత్తగూడెం సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు





**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురష్కరించు కొని పలు ఆదివాసీ సంఘాల ఆద్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్నిప్రాంతాల నుండి పెద్దఎత్తున ఆదివాసీలు పట్టణ కేంద్రానికి చేరుకొని స్థానిక ప్రధాన సెంటర్‌లో కొమ్ము నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రింగ్‌రోడ్ సెంటర్‌లోని ఆదివాసీ దినోత్సవ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదివాసీలు పురాతన సాంసృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ తమ మనుగడను కాపాడుకుంటూ భావి తరాల వారికి స్పూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఆదివాసీలు ఏ సంఘంలో ఉన్నా అంతామమేకమై ఒకతాటిపైకి వచ్చి తమ సమస్యలను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వాలు ఆదివాసీలకు కల్పించాల్సిన హక్కులను పర్యవేక్షించాల్సిన అవసరం కూడా మనమంతాకలిసి పరిశీలించుకోవాలని 1/70 చట్టం, స్థానికతపై రిజర్వేషన్‌లు, ఏజెన్సీ దృవీకరణ పత్రాలు, భూమిలేని గిరిజన నిరుపేదలకు భూమి పంపిణీ, ఇల్లు లేని వారికి డబుల్‌బెడ్‌రూమ్‌లు వంటి డిమాండ్‌లను పరిష్కరించుకోవడంలో అంతా సమైఖ్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, వగ్గెల పూజ, సోయం వీరభద్రం, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్య ద్వారా ఉన్నత చదువులకు అవకాశం

**-ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభం**

**భద్రాచలం ప్రభాతవార్త:**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్లకు సంబంధించి మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు భద్రాచలం పట్టణంలో క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరించి, వారి సమక్షంలో గృహలక్ష్మి దరఖాస్తుల సమర్పించడానికి వచ్చినటువంటి మహిళలకు అడ్మిషన్ల గురించి తెలియజేయడం జరిగింది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ భద్రాచలం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బి.నీరజ, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్‌వి రమణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత లోపానికి గురి కాకుండా చూడాలి

**అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలి**

**జిల్లా సంక్షేమ శాఖాధికారి టి సుమ**



**ఖమ్మం, ఆగస్టు 9, ప్రభాతవార్త ః**
అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందించి రక్తహీనత లోపంకు గురికాకుండా చూడాలని జిల్లా సంక్షేమ శాఖాధికారి టి సుమ, జిల్లా పోషణ అభియాన్ సిబ్బందిని ఆదేశించారు. ఐడీఓసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి కార్యాలయంలో బుధవారం జిల్లాలోని ప్రాజెక్టుల పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్లతో పోషణ్ అభియాన్ కార్యక్రమం అమలు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి నెల విధిగా అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన పిల్లల ఎత్తు, బరువులు చూసి బాధపడుతున్న చిన్నారులను గుర్తించి అదనపు పోషకాహారం అందజేస్తూ సూపర్వైజర్ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారులను స్థానిక వైద్యశాలలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని అప్పటికి మెరుగైన ఫలితాలు రానిపక్షంలో న్యూట్రిషన్ రియాబిటేషన్ సెంటర్‌కి పంపే విధంగా తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, 6ఏళ్ళలోపు చిన్నారులను రక్తహీనత లోపంతో బాధపడకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖాధికారులు సమన్వయంతో నిరంతరం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఉన్న 1840అంగన్వాడీ కేంద్రాలలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదుల సహకారంతో అంగన్వాడీ కేంద్రాలలో పెరటి తోట పెంపకాలు చేపట్టి పౌష్టిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తూ తద్వారా కలిగే లాభాలు తెలియజేయాలని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాలో 1910 4జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందని గతంలో ఉన్న లిఖితపూర్వకంగా రిజిస్టర్లను రద్దు చేస్తూ ఆన్‌లైన్ పద్దతిలో నమోదు చేసే విధంగా ఈ కార్యక్రమం చేపట్టాలని పోషణ ట్రాకర్ అప్లికేషన్, న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో లబ్ధిదారుల సంఖ్య సమాంతరంగా ఉండాలని పోషణ క్రటాకర్ అప్లికేషన్ అనేది జాతీయ స్థాయిలో వినియోగించేది కాబట్టి అప్పుడప్పుడు సాంకేతికపరమైన సమస్యలు తల్లెత్తుతాయని వెంటనే సబంధిత అధికారులకు తెలియ జేసినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా పోషణ అభియాన్ సిబ్బంది నూతనంగా నియమితులైన జిల్లా మహిళా శిశు వికలాంగులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ జిల్లా అదికారిణి టి సుమను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సమీక్షా సమావేశలో పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, బ్లాక్ కో ఆర్డినేటర్లు లలిత, శ్యామిలి, హారీష్, ప్రసాద్, రమేష్, సితార, జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.







## కాటికాపరులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

**ఖమ్మం, ఆగస్టు 9, ప్రభాతవార్త ః**
నగరంలోని మున్నేరు ప్రకాష్‌నగర్ కాల్వఒడ్డు వైకుంఠదామాలలో వంశపరా పర్యాయంగా శవాలకు అంత్యక్రియలు చేసి అర్హులైన కాటికాపరులకు ప్రభుత్వం దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌లకు కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాబు విజ్ఞప్తి చేశారు. నగరంలోని కాల్వవోడ్డులో ఉన్న వైకుంఠదామంలో కాటికాపరులు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ.... ప్రభుత్వం దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంతో పాటుగా ప్రకాష్‌నగర్, కాల్వవోడ్డు శవాలకు అంత్యక్రియలు చేసే వారిని మున్సిపల్ కార్పొరేషన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా చేర్చాలని ప్రాధేయపడ్డారు. కరోనా మొదటి, రెండవ దశలో అప్పటి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రాణాలకు తెగించి ఎన్నో శవాలకు ఉచితంగా అంత్యక్రియలు చేశామని తెలిపారు. కాటికాపారులను ప్రభుత్వం గుర్తించి దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వేణు, కె సైదులు, ఏపూరి తరుణ్, పడిశాల వీరస్వామి, గట్టికోండ చుక్కయ్య, కె కాశయ్య, లక్ష్మమ్మ, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు ప్రజాశాంతి పార్టీ

**12న ఖమ్మం పార్టీ అధినేత కెఏ పాల్ చే పార్టీ కార్యాలయం ప్రారంభం**

**విలేకరుల సమావేశంలో ప్రజాశాంతి పార్టీ ర్రాష కో ఆర్డినేటర్ డి ప్రకాష్**

**ఖమ్మం, ఆగస్టు 9, ప్రభాతవార్త ః**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాశాంతి పార్టీని ప్రజలకు చెరువలో ఉంచేందుకు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డి ప్రకాష్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన




విలేకరుల సమావేవంలో ఆయన మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాశాంతి పార్టీ అదినేత కేఏ పాల్ ప్రజాశాంతి పార్టీని ఏర్పాటు చేశారన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ నెల 12న ఖమ్మం నగరంలోని ముస్తాఫా నగర్ లో ప్రజాశాంతి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టేందుకు పథకాలు పెట్టి ఆచరణలో మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని తమ పార్టీ ఆద్వర్యంలో ఇతర దేశాల నుండి కొన్ని కంపెనీలను హైదరాబాద్‌కు పిలిపించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు గాను అక్టోబరన 2న హైదరాబాదులో మీటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం కో ఆర్డినేటర్ విఠల్‌కుమార్, జి నాగరాజు పాల్గొన్నారు.

## మన్నెసీమ కళారత్న

**-ఏజెన్సీ నాటక రంగానికి వన్నె తెచ్చిన కళాకారుడు సీవీకేరావు**

**-నేడు ఆయన ప్రథమ వర్ధంతి**



**చర్ల, ప్రభాతవార్త :**
మన్యసీయ కళారంగాన్ని ఎనలేని పేరు తెచ్చి ఈ ప్రాంతానికే వన్నె తెచ్చిన ప్రముఖ రంగ స్థల నటుడు దర్శకుడు, నాయకులు, సామాజిక సేవామూర్తి సీవీకే రావుగా సుపరిచితులైన చింతల చెరువు వెంకట కృష్ణారావు నాటి తూర్పుగోదావరి జిల్లా చర్ల మండలం లింగాపురంలో జూన్ 5న 1929 చింతల చెరువు వెంకట సుబ్బయ్య సుబ్బమ్మ దంపతులకు కృష్ణారావు జన్మించారు. రెండేళ్ళకే తల్లిని కోల్పోయిన ఆయన చిన్నాన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తామరపత్ర గ్రహీత చింతల చెరువు వెంకటఅద్రి మహాలక్ష్మమ్మ దంపతులకు దత్త పుత్రుడైన తన జీవన ప్రయాణం కొనసాగించారు. చర్ల, భద్రాచలం, ఏలూరు, చెన్నై ప్రాంతాలలో విద్యాభ్యాసం చేసి బీఏఎల్ఎల్‌బీ వరకు చదివారు. 1959 నవంబర్ నుండి సామాజిక విద్య నిర్వహణ సంస్థలో వెంకటాపురం బ్లాక్ డవలప్‌మెంట్ అధికారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి తన సేవలు అందించారు. చిన్నానన్న వెంకటాద్రి ప్రేరణతో రాజకీయ రంగంలో ఎలాంటి పదవులు ఆశించకుండా సేవాభావంతో కడదాక కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. విద్యార్థి దశ నుండే నాటక రంగంవైపు నడకలు సాగించిన ఆయన తనకు ఇష్టమైన నాటక రంగంలో ఎంతో కృషి చేశారు. నటుడిగా.. దర్శకుడిగా ... న్యాయనిర్ణేతగా పరిషత్ నిర్వహకుడిగా బహుపాత్రాభినయం చేసిన సీవీకే రావు చర్ల మన్నెసీమకు నాటరంగ చిరునామాగా నిలిచారు. గుడిలోకం వలయం మృగమైదానం, సుమతి కృష్ణ పక్షం ఒంటెద్దు ఒండి వంటి నాటకాల్లో సీవీకే నటన నాటి ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కటక్‌లకో అలహాబాద్ వంటి నగరాల్లో సైతం నాటక ప్రదర్శనలు చేసి ఎందరో అభిమానం చూరగోన్నారు.

చర్ల ప్రాంత నాటక కళారంగానికి విశేషమైన సేవలు అందించిన ఆయన 1997 ఆగష్టు 3న ఏర్పడిన శ్రీదేవభక్తుని నందీశ్వరుడు స్మారక నాటక పరిషత్ అధ్యక్షుడిగా సుమారు 16 కళాపరిషత్‌లు నిర్వహించి తెలుగు ప్రాంతాలలోని అనేక మంది కళాకారులకు చేయూత నిచ్చిన కళా బంధువు ఆయన. చర్ల మనుగడ కోసం తాను జన్మించిన చర్ల ప్రాంత అభివృద్ధిలో నేను సైతం అంటూ అనేక విధాలుగా కృషి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపనలో వారి కృషి అమోఘం. అలాగే బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు మాత్రమే గాక ఎన్నో నిర్మాణాలు సంస్థలు ఏర్పాటుకు పరోక్ష సాకారం అందించిన ఆయన చిరకాల వాంఛ చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు కోసం కృషి చేశారు.

శరీరం సహకరించని వృద్ధాప్యంలో కూడా ఎక్కడ నాటక ప్రదర్శనలు జరిగినా తప్పకుండా వెళ్ళేవారు. మంచి ప్రదర్శన చూస్తే మరింత శక్తి వచ్చి మరికొన్నాళ్ళు జీవిస్తానని అనేవారు. చక్కని సమయ పాలన మంచి పుస్తక పఠనం నిత్యం కళారంగ సామాజిక విశేషాలతో జీవించిన సీవీకే 94 ఏళ్ళ జీవితాన్ని కొనసాగించి 21 ఆగష్టు 2022 అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. నేడు ఆయన ప్రథమ వర్ధంతి స్థానిక శైలజా వివాహార్‌లో జరగనుండి. వారి తొలి వర్ధంతిని పురస్కరించుకుని ఆగష్టు 10న చింతచెరువు వెంకటాద్రి స్మారక సమితి పక్షాన వారి పేరు మీదుగా హృదయాంజలి అనే స్మృతి సంచిక అలాగే వారి శిలా విగ్రహం, ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించనున్నట్లు వారి కుమారులు సీవీ రమణ, సీహెచ్ రతీష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉండవల్లి అరుణ్‌కుమార్, జలగం ప్రసాద్‌రావు, సంభావి, చంద్రశేఖర్, తదితర ప్రముఖులు హాజరుకానున్నారు.

## ఘనంగా గిరిజన హక్కుల దినోత్సవ కార్యక్రమం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలో బుధవారం ఎల్‌హెచ్‌పిఎస్ కార్యాలయంలో గిరిజన హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తోలుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో గిరిజన హక్కుల కోసం పోరాడిన ధీరుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్‌హెచ్‌పి ఎస్ ఐక్యవేదిక నాయకులు బానోత్ బద్రు నాయక్, ఎస్‌కె.నజీమా సంయుక్తంగా మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని షెడ్యూల్ ఏరియాలను ఖతం చేసే కుట్ర జరుగుతుందన్నారు. గిరిజన మహాపురుషుల జీవిత చరిత్రలను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా లభించిన మత స్వేచ్ఛను నిరాకరించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు కోటేశ్ నాయక్, జంపా నాయక్, ఉపేంద్ర బాయి, ఐక్యవేదిక నాయకులు రావుల వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, సతీష్‌నాయక్, సంతోష్‌నాయక్, వీరన్న నాయక్, శ్రీనివాస నాయక్, హనుమంతరావు, మురళి, ఉష, మదన్ పాల్గొన్నారు.






# నేడు మణుగూరులో పొంగులేటి పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*
ఈ నెల 10న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మణుగూరులో పర్యటించనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్‌గా ఎన్నికై తొలిసారిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పినపాక నియోజకవర్గంలోని మణుగూరుకు మధ్యాహ్నం 3 గంటలకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఆయనతోపాటు భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని తోగ్గూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అనంతరం గుట్ట మల్లారం గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## గృహలక్ష్మీ పథకం ధరఖాస్తు గడువు పొడగించాలి

### -మణుగూరు ఎంపీడీవోకు సీపీఎం నాయకులు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకునే తుది గడువు ఈ నెల 31 వరకు పొడగించాలని కోరుతూ సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఎంపీడీవో కె.చంద్రమౌళిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు, లెనిన్‌బాబు, మడి నర్సింహారావు, నందం ఈశ్వర్‌రావు, గుర్రం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ, దళితబంధు ధరఖాస్తుల ప్రక్రియ పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



మణుగూరు మండలం, పట్టణంలో గృహలక్ష్మీ, దళితబంధు పథకాల ధరఖాస్తుల ప్రక్రియ బుధవారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఇందులో భాగంగానే గృహలక్ష్మీ, దళితబంధు పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకుని లబ్దిపొందాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఎడ్ల శ్రీనివాస్, రమణ, రవి ప్రసాద్, సృజన్, రమేష్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలను పీవో లక్ష్మీపతిగౌడ్ అందజేశారు. గని అధికారులు జె.వీరభద్రుడు, ఎండి మదార్‌సాహెబ్, ఐఎఫ్‌టీయూ యూనియన్ నాయకులు నాసర్ పాషా, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## కొమురం భీంకు ఘన నివాళి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం స్థానిక హనుమాన్ టెంపుల్ వద్ద కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ గడువు పెంచాలి

### -మణుగూరు మండల, పట్టణ

### సీపీఐ కార్యదర్శులు మోహన్‌రావు, సుధాకర్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*



గృహలక్ష్మీ గడువు తేదీని ఈ నెల 31 వరకు పొడగించాలని మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్ అన్నారు. వారు బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో రోజులుగా ప్రజలు గృహలక్ష్మీ పథకం కోసం ఎదురు చూస్తున్నారని మూడు రోజుల గడువు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ధరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గడువు పొడగించి అందరూ ధరఖాస్తులు చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్, ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో తోట రమేష్, అక్కి నర్సింహారావు, సర్వర్, సొందెకుటుంబరావు, వీరయ్య, ఎస్కే నాయుడు, రాజబాబులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

*అశ్వాపురం,ఆగస్టు09,ప్రభాతవార్త.*



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బుధవారం మండల ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల సాంప్రదాయ డప్పు వాయిద్యాలతో, నృత్యాలతో చింతిర్యాల క్రాస్‌రోడ్డులోని ఆదివాసీ భవన్ నుండి బస్టాండ్ సెంటర్‌వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులకోసం పోరాడాలని,పోడు పట్టాలు రాని గిరిజనుల ఐక్యంగా పోరాడి పట్టాలు సాధించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సర్పంచులు, ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన ఏ4 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

*మణుగూరు రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త:*
మణుగూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ నందు నూతన ఏ4 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ. రామ్మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు సర్కిల్ నందు 15ఏ4 దుకాణాలలో మొండికుంట మినహా మిగతా 14 దుకాణాలకు ఆశక్తి గల వారు 4 నుండి 18వ తేది వరకు డిపిఈవో కొత్తగూడెం కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఏదైనా సమాచారం కొరకు :9440902685 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

*మణుగూరు రూరల్,ఆగస్టు 09 ప్రభాతవార్త:*



మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ రాఘవేంద్రరావు పర్యావేక్షణలో సిఐ.బాలజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం మణుగూరు పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పట్టణంలోని సురక్షాబస్టాండ్,పూలమార్కెట్ ఏరియా,పెట్రోల్ బంక్,అంబేద్కర్ సెంటర్‌లలో పోలీస్ అవుట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ అవుట్‌పోస్టులలో నిత్యం పోలీస్‌సిబ్బంది ఉండి ట్రాఫిక్ నియంత్రించనున్నారు. దీన్ని వలన ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలి

### -మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :*
ఆదివాసి జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఆదివాసీయుల పోరాట యోధుడు కొమురం భీం అని ఆయన ఆశయాల కోసం ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యావంతులు, ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలన్నారు. హక్కులను ఐక్యంగా రక్షించుకోవాలన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు కొమురం భీం ఇచ్చిన నినాదాన్ని జల్ జంగిల్ జమీన్ దూరం చేస్తూ ఆదివాసీ అభివృద్ధిని పక్కనబెడుతున్నాయని అన్నారు. తొలుత బైక్ ర్యాలీగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కేవీ రావు, బీరం సుధాకర్‌రెడ్డి, పుచ్చకాయల శంకర్, కనకయ్య, సామా శ్రీనివాసరెడ్డి, వెంకట్రావ్‌గౌడ్, తరున్‌రెడ్డి, బాజీ, ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీ విత్తనాలతో భారీగా మోసం చేస్తున్న వ్యాపారస్తులు

ఇల్లెందు రూరల్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



మండలంలో యధేచ్ఛగా వెలిసినటువంటి ఎరువుల పురుగులమందులపై అధికారుల నియంత్రణ లేకపోవడంతోనే వారు విచ్చలవిడిగా కల్తీ విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. నాణ్యతలేని విత్తనాలను అమ్మడం వల్ల రైతులు నష్టపోవాల్సి వస్తోనతంది. మోసపూరితమైన మాయమాటలను నమ్మి విత్తనాలను కొనుగోలు చేసి పంట సాగు చేసుకుంటున్న క్రమంలో పంటలు మొలిసే దశకు వచ్చి నాలుగు నుంచి ఐదు ఆకుల గల దశలో ఉన్నటువంటి పత్తి పైరును గమనించిన రైతు అవి గోంగూర ఆకులవలే ముడుచుకొని ఉండటాన్ని చూసిన రైతు లబోదిబోమంటున్నాడు. వ్యాపారుల వద్దకు వెళ్లి తమ గోడును విన్నవించుకునే సమయంలో సమయం వచ్చిన నాటి నుంచి తమకు ఏమీ తెలియదంటూ తమ షాపులో చుట్టు తిరగవద్దంటూ మేము నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేశామంటూ చెప్తున్నారు. తమ షాపుల్లో చుట్టూ తిప్పుకుంటూ వారిని మోసానికి గురి చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలు సరిగా పంపిణీ చేశామంటూ కబుర్లు చెప్తూ తమ షాపుల్లో చుట్టూ తిప్పుకుంటూ వారిని మోసానికి గురి చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేశామంటూ కబుర్లు చెప్తూనత తమ షాపుల్లో చుట్టూ తిప్పుకుంటూ వారిని మోసానికి గురి చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలు సరిగా పంపిణీ అవుతున్నాయా లేదా అంటూ చూడకుండానే వ్యాపారస్తులకు విత్తనాలు అమ్ముకొని పర్మిషన్లు జారీ చేస్తున్నారు. అధికారులు లోకమేగా రైతులు అనుకుంటున్నారు లేదా ఆ వ్యాపారి అధికారులను మోసం చేసి తమ విత్తనాలను అమ్ముకుంటున్నారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు క్షేత్రసానథ్యిలో పరిశీలన చేయడం లేదని, అందువల్లనే రైతులను మోసం చేస్తున్నారంటూ వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి కల్తీ విత్తనాలు విక్రయించకుండా చూడాలని, రైతులను కాపాడాలని కోరుకుంటున్నారు.




## వేములవాడలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఇల్లెందు రూరల్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



మండలంలోని వేములవాడ గ్రామంలో ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల కోసం ఎంతో మంది ఆదివాసీ గిరిజనుల నుంచి తెగతలు నుంచి బిర్సా ముండా లాంటి అమరులు ఆదివాసులను ఈ రోజు ప్రపంచానికి గుర్తుండి పోయేలా ఉన్నారంటే అమరుల తానయగాలు ఈరోజు మటికి ఆదివాసీ గిరిజనులు గిరిజన గూడాలు మర్చిపోలేకపో తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరెం స్వామి, సుభద్ర, దానసరి కోనయ్య, కిషోర్, తాటి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపిఎఫ్ వివరాల కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్

కోల్‌బెల్ట్, ఆగస్టు09, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు సీఎంపిఎఫ్ వివరాల కోసం తలెత్తుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని గోదావరిఖని రీజియన్ కమీషనర్ హరి పచౌరీ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి జీఎం కార్యాలయంలో బుధవారం సమావేశ మందిరంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో హరి పచౌరీ మాట్లాడారు. ఇక నుండి ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాల కోసం చిట్టీల కోసం ఎదురు చూడకుండా ఒక ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించటం జరిగిందని అన్నారు. తద్వారా సింగరేణి కార్మికులు తమ సీఎంపిఎఫ్ జమ వివరాలను చూసుకునే అవకాశం కల్పించామన్నారు. సీఎంపిఎఫ్, పిఎఫ్ ధరఖాస్తులను నింపేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు పాటించాలని, ఈవిషయంలో ఆయా గనుల సంక్షేమాధికారులు దృష్టి సారించాలని కోరారు. సీఎంపిఎఫ్ నామినేషన్ల విషయంలో ఎదురయ్యే సమస్యల గురించి తెలియపరచి వాటిని ఎలా పరిష్కరించాలో హరి పచౌరీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ఇతర శాఖల అధికారులు కవీంద్ర, అజ్మీర తుకారాం, డాక్టర్ సురేష్, సిజె సురేఖ, బి శివకేశవరావు, జి రాజు, బి శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, తొగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

కొత్తగూడ ఆగస్టు 9 ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని కొత్తగూడ మండల ఆదివాసీ వివిధ సంఘాల నాయకులు ఘనంగా జరుపుకు న్నారు. ముందుగా గాంధీనగర్ గ్రామం నుండి ఆదివాసీలు వివిధ వేశాధారణలో డోలీ చప్పుల్లతో సాంప్రదాయ నత్యాలు చేస్తూ, విశ్లంబులు ఎక్కుపెట్టి 500 మంది ఆదివాసీలతో రాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ బియ్యాల జనార్దన్ విగ్రహానికి, కొమురంభీం విగ్రహంకు పూలమాలలు వేశారు. ప్రొఫెసర్ ఈసం సారయ్య, తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి ఆదివాసీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఈజేఏసీ నాయకులు వాసం వీరాస్వామి, చుంచ సారయ్య,ఎంఆర్పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, ఎన్డీ నాయకులు భూర్క వెంకటన్న, పుల్లన్న, నర్సక్క, వివిధ సంఘాల నాయకులు ఆలూరి రాజు, కుంజ నర్సింగరావు, విజయ్, తోలెం దాసు, వట్టం సాయిలు, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ(డీలర్), ఎంపల్లి సమ్మయ్య, సారయ్య, పెనుక లక్ష్మణ్,తుర్స శ్రీరాములు, సందీప్, పెనుక రాంచందర్, అల్లెం జంపయ్య, సిద్ధబోయిన సంజీవ, వాసం రాజమ్మ, బంగారు సమ్మక్క, కంగాల స్వరూప, సరోజన పాల్గొన్నారు.

## - పీఎంఎఫ్ఎంఈ రాయితీ రుణాలను వినియోగించుకోవాలి

- ఆస్తుల కల్పనకు కృషి చేయాలి
- డీఆర్డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ (ఏపీడీ) గొట్టె శ్రీనివాస్

రాయపర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త

స్వయం సహాయ సంఘాలు, మహిళలు గ్రామైఖ్య సంఘాల బ్యాంకుల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంతో వివిధ రకాల వ్యాపారాలను స్థాపించుకొని అన్ని రంగాలలో ప్రగతి సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని డీఆర్డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్(ఏపీడీ) గొట్టె శ్రీనివాస్, అన్నారు. బుధవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గల తుంగభద్ర వీఓలోని వెన్నెల మహిళా సంఘం సభ్యురాలు వేముల స్వరూప, ఏపీజీవీబీ ఇల్లంద శాఖ ఆర్థిక సహకారంతో సెర్ప్ పీఎంఎఫ్ఎంఈ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పిండిగిర్ని నూనె పప్పు మిల్లుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల రునాలతో ఆస్తుల కల్పనే ధ్యేయంగా వ్యాపార వాణిజ్య, రంగాల్లో రాణించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్‌లో పీఎం ఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాల ద్వారా 35 శాతం రాయితీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్, డీపీఎం సరిత, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, సెర్ప్ ఏపీఎం వేణు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, గ్రామ, మండల ఓఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, జనగాం మౌనిక, వీవోఏలు కత్తి స్రవంతి రమ, రమ్య, ఆకుల స్రవంతి, శోభ, పద్మ, మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహమూద్‌పట్నంలో ఆదివాసీ దినోత్సవం

కేసముద్రం, ఆగస్టు 9, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మహమూద్‌పట్నం గ్రామంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ సేవాలాల్, కొమురంభీం, అంబేద్కర్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ఆయా తెగలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాం గ్రెస్‌దేనన్నారు. ఆదివాసీలను తప్పుడు హామీలతో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు చుక్కల ఉదయచందర్, అల్లం నాగేశ్వర్‌రావు, దస్రునాయక్, నాయిని సత్యపాల్‌రెడ్డి, బండారి దయాకర్, అంబటి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబులాల్, సురేష్, తిరుపతి, యాకుబ్, రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోరాటాలతోనే ఆదివాసీల హక్కుల రక్షణ

### మణిపూర్ ఆదివాసీలకు సంఘీభావం తెల్పుదాం

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :

పోరాటాలతోనే ఆదివాసీల హక్కుల రక్షణ కలుగుతుందని కాంగ్రెస్ నాయకులు బి రాజశేఖర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యక్రమంలో భాగంగా పల్లె నిద్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు బుధవారం కారేపల్లి మండలంలోని రొట్టే మాకిరేవు గ్రామంలో నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో రాజశేఖర్ మాట్లాడుతూ.... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలను అణచివేసే కుట్రలను చేస్తుందని విమర్శించారు. అదానీ, అంబానీలకు సహజ వనరులను కట్టబెట్టే దురుద్దేశ్యంతో మణిపూర్‌లో తెగల మధ్య బీజేపీ చిచ్చుపెట్టిందన్నారు. కార్పొరేట్ దోపిడీకి ఆదివాసాలు అడ్డుగా ఉన్నారని వారిని అడవుల నుండి తరిమివేసే చర్యలు చేపట్టుతున్నారన్నారు. ఆదివాసీల ఐక్యంతోనే పాలకుల దోపిడిని ఎదుర్కొవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ వచ్చినట్లు గిరిజన బందు అమలు చేయాలని, రిజర్వేషన్లు అమలు చేయాలని, ఖమ్మం జిల్లాలో నూతన ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఆదివాసీలు అండగా ఉండాలని చిరకాల సమస్యలను కాంగ్రెస్ ఒక్కటే పరిష్కరిస్తుందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల ఉమ్మడి తిరుపతిరావు, గుగులోత్ శ్రీనునాయక్, మల్లెల నాగేశ్వరరావు, అజ్మీర నరేష్‌నాయక్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



# .'గృహలక్ష్మి ' గందరగోళం

**పడిగాపులు పడుతున్న అర్జీదారులు**

**సక్రమంగా లేని నిబంధనలు**

**గడువుచాలక ఇక్కట్లు**

**దండుకుంటున్న జిరాక్స్ కేంద్రాలు, ఫోటో స్టూడియోలు**







*దమ్మపేటరూరల్,ఆగస్టు 9 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది పథకాల అమలుతీరు చూసి ప్రజలు ఒకింత సంబరపడుతున్న, మరొక వైపు దిగులు తప్పడం లేదు. ఎన్నికల సమయం దగ్గరకు ముంచుకురానే వచ్చింది. వచ్చే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానే వస్తుందని మేధావుల అంచనా. ఇప్పటివరకు లేని సంక్షేమ పథకాలు ఇబ్బడిముబ్బడిగా ఒకదాని తర్వాత మరొకటి వచ్చేస్తుంటే ప్రజలు గందరగోళం లో పడుతున్నారు. నిన్నా మొన్నటి వరకు బిసి బంధు పేరుతో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అంటూ బిసి లను మీసేవా కేంద్రాల చుట్టూ, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా ప్రదక్షిణలు చేయించారు. ఆ తర్వాత మైనారిటీ బంధు అన్నారు. ఇదంతా పూర్తి కాకాముందే తాజా గా 'గృహలక్ష్మి' అంటూ మరొక క్రొత్తపథకం . ఇన్ని పథకాలు వెంటవెంటనే ఆఫర్‌లు వస్తుంటే ప్రజలు తబ్బిబ్బు అవుతున్నారు. మండలంలో పండుగ వాతావరణం లా కార్యాలయాలన్నీ కోలాహాలంగా దర్శనమిస్తున్నాయి.

### 'గృహలక్ష్మి ' గందరగోళం ...

ప్రభుత్వం నుండి ఈ పథకానికి సంబందించి ఖచ్చితంగా 8వతేదీన ప్రకటన వెలువడినట్లు అర్జీదారులు వాపోతున్నారు. దానిలో ఉన్న వివరాలను పరిశీలిస్తే 10వతేదీ లోపుగా అందజేయాలని ఉంది. అంటే కేవలం మూడురోజులు మాత్రమే. ప్రకటన వచ్చిన తేదీన పంచాయితీలలో వినియోగదారులకు ఎవరికీ తగిన సమాచారం అందదు. ఇక పోతే రెండవ రోజు చూస్తే ప్రతతి ఒక్కరిలో ఆత్రుతతో కూడిన భయం. ధరఖాస్తులో పేర్కొన్న అన్ని పత్రాలను జిరాక్స్ కాపీలతో జత చేయకపోతే ఎంపిక అవుతుందో లేదో అనే ఆందోళన. దానిలో తలకుమించిన నిబంధనలు ఉన్నాయి. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో అర్జిదారులు తలలు పట్టుకుంటున్నారు.

### పడిగాపులు పడుతున్న అర్జీదారులు .

ధరఖాస్తు ఫారములు అందక అర్జిదారులు జిరాక్స్ కేంద్రాల వద్దనే పడిగాపులు పడుతున్నారు. పథకం పేరులోనే గృహ లక్ష్మి అని ఉండటంతో ధరఖాస్తు ఫారం తీసుకోవడానికి కూడా మహిళలే రావాలంటూ ఇబ్బందులు పెడుతున్నారని కొందరు ఆవేధన చెందుతున్నారు. దీని వలన చంటిపిల్లల తల్లులు ,ఒంటరి మహిళలు ,వృద్దులు అనేకమంది ఇబ్బంధులు ఎదుర్కొన్నారు. గతంలో మీసేవా కేంద్రాల వద్ద ధరఖాస్తు చేస్తే సరిపోయేది. కానీ ఇప్పుడు తాజాగా మాన్యువల్ ధరఖాస్తులు కావడంతో చదువురాని నిరక్షరాస్యులకు ఎలా ధరఖాస్తు చేసుకోవాలో తెలియని పరిస్థితి. ధరఖాస్తు ఫామ్స్ పట్టుకొని పలువురి వద్దకు తిరుగుతూ పూర్తి చేయండయ్యా అంటూ చేస్తున్న రోధన చెప్పలేనిది. తాజాగా వివాహాలు జరిగిన వారికి ప్రత్యేకంగా ఆధార్‌కార్డులలో పేర్లు తప్పులుగా ఉండటంతో కొందరు ఆంధోళన. పూర్తి వివరాలు అర్జిదారులకు తెలియక, అదికారులకు కొంత తెలిసితెలియక, ప్రజా ప్రతినిధులు అన్ని చోట్లా పట్టించుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### సక్రమంగా లేని నిబంధనలు ..

పథకానికి అవరమయ్యే నిబంధనలు పూర్తిగా సక్రమంగా లేవని ఆవేధన చెందుతున్నారు. ముఖ్యంగా ఖాళీ ఇంటిస్థలం అన్నారు కదా. మరలా దాని రిజి స్ట్రేషన్ కాపీ జతచేయాలంటున్నారు. ఏజెనీ పల్లె గ్రామాలలో రిజిస్ట్రేషన్ చేసేదెవరు...? ఎంతఖర్చు అవుతుంది...? ఇది సాధ్యమేనా....? మరొకటి కరెంట్‌బిల్ వ్యవహారం చూస్తే, ఖాళీ ఇంటిస్థలానికి కరెంట్ బిల్ ఉంటుందా..? అది సాధ్యమేనా...?

కుల దృవీకరణ, ఆదాయ దృవీకరణ ..వీటి సంగతి అంతా ఇంత కాదు. సాధారణ రోజుల్లోనే ఈ రెండు ధృవపత్రాలు పొందాలంటే సామాన్య ప్రజలకు చుక్కలు కనిపిస్తాయి. రెండురోజుల్లో ఇది సాధ్యమా...?

మరొక విచిత్రం ఇంటిపన్ను రశీదు నెంబర్ కావాలంట... ఖాళీ ఇంటి స్థలం ఉంటే ఇంటిపన్ను ఎలా కడతారు.. ఇది సబబేనా...? విచిత్ర నిబంధనలతో అర్జిదారులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి.

ఈ ప్రశ్నలన్ని ప్రజలలో రావడంతో ఎట్టకేలకు ముందుగా ధరఖాస్తులుఇవ్వండి, పరిశీలనకు వచ్చినప్పుడు తగిన ఆధారాలను అధికారులకు చూపవచ్చునంటూ క్రొత్త రాగం పలికారు అధికారులు.

### దండుకుంటున్న జిరాక్స్ కేంద్రాలు,ఫోటో స్టూడియోలు ..

ధరఖాస్తు ఫారం నుండి అన్ని జిరాక్స్‌లు తీయాలంటే ఒకొక్క లబ్దిదారునికి ధాదాపుగా 100రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెబుతూ కొన్ని జిరాక్స్ కేంద్రాల వారు పూర్తిగా దండుకుంటున్నారు. అంతేగాక కరెంట్ లేకపోతే జనరేటర్ తో జిరాక్స్ తీయాలంటే అధనంగా డబ్బులు ఇవ్వాలంటూ నిరుపేదలను నిలువునా దోపిడి చేస్తున్నారు. ఇదంతా ఒక విధమైతే ధరఖాస్తులు తీసుకునే కార్యలయ సిబ్బందితో మరొక ఇబ్బంది. దీనిలో రెండు జిరాక్స్‌లు సరిగ్గా ప్రింట్ లేవు. మళ్ళీ తీసుకురావలంటూ సమాధానం. ధరఖాస్తులకు రెండు పాస్ ఫోటోస్ కావాలంట. వాటి ఖరీదు మాములగా నైతే 50రూపాయలు, ఇప్పుడైతే 70 రూపాయల వరకు చేశారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

### అర్జీదారు...



' మా అమ్మాయికి మూడు నెలల క్రితం పెళ్ళి చేసాము. అత్త గారింటికి పంపించాము. వేరే అదె ఇంట్లో ఉంటున్నారు. వారికి ప్రత్యేకంగా ఆధార్‌కార్డు లేదు. రేషన్‌కార్డు లేదు. ఇప్పటివరకు క్రొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. పాన్‌కార్డు కావాలంటే ఆదార్‌కార్డు లో మా అమ్మాయి పేరు మారలేదు. నేను ఇచ్చిన ఇంటిస్థలం కు రిజిస్ట్రేషన్ అవ్వదన్నారు. నాకు ఇల్లు రాదాయ్య...' అంటూ ఆవేధన చెందింది.




# కలెక్టర్‌ను కలిసిన మండల ప్రజాప్రతినిధులు

*దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



దమ్మపేట మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు బుదవారం జిల్లా కలెక్టరన ప్రియాంక ఆలను కలిసి వినతిపత్రం అందజేశారు. దమ్మపేట మండలంలోని లింగాలపల్లి జమేదారు బంజర గ్రామాల మధ్య గల 1458/1 సర్వే నెంబర్‌లలో గల భూములకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన నూతన పాస్ పుస్తకాలు ఇప్పటివరకూ అందలేదని కలెక్టర్‌కు తెలిపారు. ఎంతో మంది రైతులు పాస్ పుస్తకాలు రాకపోవడంతో సబ్సిడీ పథకాలు, రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, కొయ్యల అచ్యుతరావు, రెడ్డిమల్ల వెంకటశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుబజార్‌లో ఆరోగ్య శిబిరం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త:*




అశ్వారావుపేట ఆరోగ్యకేంద్రం పరిధిలోని తూర్పుబజార్‌లో బుధవారం ఆరోగ్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 34 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కండ్ల కలకలు గల 8మందిని గుర్తించి వారికి అవసరమైన చుక్కల మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వియలక్ష్మి, సూపర్‌వైజర్ రాణి, ఎఎన్ఎం చిలకమ్మ, సుప్రియ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*మునగాల, ఆగస్టు 9 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 35 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచ నీయన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచాయితీయ కార్య దర్శులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయా లని, కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే జెఎసి నాయకులతో చర్చించి సమ్మె విరమణకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బండారు గురవమ్మ, మామిడి వెంకన్న, వసరం, భిక్షం, గోపయ్య, వెంకటేశ్వర్లు, ముత్యాలు, రమణ, రేణుక, ఎల్లమ్మ, మంగమ్మ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

*కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త*

మండల పరిధిలోని భీక్యాతండా, కొమరబండ, నల్లబండగూడెం గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి కారణమైన సూక్ష్మాతి సూక్ష్మజీవి గాలి ద్వారా, కలుషితమైన మేత, నీరు ద్వారా పశువులకు వ్యాపిస్తుందని ఈ వ్యాధి సోకిన పశువుల నాలుక, నోటిలో ముక్కుపైన, కాలిగిట్టల మధ్య పొక్కులు వస్తాయని కొన్నిసార్లు పొదుగు వాపు వ్యాధి కలుగుతుందని తెలిపారు. నోటిలో పుండ్ల వలన మేత తినలేకపోవుట, నోటి నుండి రక్తంతో కూడిన చొంగ కారుట, కాళ్లలోని పుండ్ల వలన నడవలేకపోవుట వంటి లక్షణాలు కనబడతాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం వలన ముక్కు, నోటి నుండి నీళ్లు కారుతూ వ్యాధి తీవ్రంగా ఉన్నప్పుడు పశువు చనిపోతుందని, కొన్నిసార్లు వ్యాధి నుండి కోలుకున్న కొన్ని పశువులు సాధారణ ఉష్ణోగ్రత తట్టుకోలేకపోవడం గమనించవచ్చని తెలిపారు. వ్యాధి రాకుండా పశు పోషకులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన నివారణ టీకాలు పశువులకు వేయించడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వీఎల్‌వోలు వెంకటేశ్వరరావు, అరుణ, సాయికృష్ణ, ఖాన్, శ్రీను, పాడి రైతులు, బిగణ, బోడా భీక్య, బాలు తదితరులు పాల్గొన్నారు.



# స్వయం పాలన కోసం సమైక్యంగా ఆదివాసీలు పోరాడాలి

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :



అన్ని రంగాలలో వెనకబడి మరింత పేదలుగా మారుతున్న ఆదివాసీల సంపూర్ణ అభివృద్ధికి స్వయంపాలనే సరైన పరిష్కారమని అందుకు ఆదివాసీలు సమైక్యంగా ఉద్యమించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆదివాసీల దినోత్సవం కారేపల్లి మండల పరిధిలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో జరిగిన ఆదివాసీ దినోత్సవం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాలకులు ఎవరైనప్పటికి ఆదివాసీలను విస్మరిస్తున్నారని అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలిస్తామన్న పాలకులు సంపూర్ణ స్థాయిలో ఆ పథకాన్ని అమలు చేయలేదని ఆయన అన్నారు. సహజ వనరులు సకల సంపదలు కలిగిన ఆదివాసీ ప్రాంతాల నుంచి ఆదివాసీ ను తరిమి వేసేందుకు వారిపై రాజ్యం హింసను ప్రేరేపిస్తుందని, ఇది సరికాదని ఆయన అన్నారు. పాలకులు గిరిజనులు అభివృద్దిని చేశామని గొప్పలు చెబుతున్నారు. కానీ ఆదివాసీ ప్రాంతాల నుంచి వలసలు విపరీతంగా నగర ప్రాంతాలకు వెలుతున్నారని పేదరికంలో వెనుక బాట ఉండటానికి ఇది నిదర్శనమన్నారు. ఆదివాసీల యువకులు అనేకమంది నిరుద్యోగులుగా మారారని జీవో నెంబర్ 3పునరుద్దరించి ఆదివాసీ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 1/70 ఏరియాలో గిరిజనేతర్ల పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని గృహలక్ష్మీ వారికి అమలు చేయాలని ఆయన కోరారు. పేదలందరికి స్వామినాథన్ పద్దతిలో ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పొడిగించాలని ఆయన కోరారు. కొమరం భీమ్ పోరాటాన్ని వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆదివాసీ ప్రాంతాల్లో జల్ జంగల్ జమీన్ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. దానికన్నా ముందు ఆదివాసీల జెండాను ఎగరవేసి కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపందా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి రాకేష్, లక్ష్మీ, భాస్కర్, లక్ష్మీనారాయణ, అనసూయ, విటల్‌సింగ్, భద్రన్న,లాల్ పాల్గొన్నారు.




## మండల కాంగ్రెస్ ఆదివాసీ చైర్మన్‌గా గోపాల్ నాయక్

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :



కారేపల్లి కాంగ్రెస్ పార్టీ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిర్వహిస్తానని మండల కాంగ్రెస్ ఆదివాసీ చైర్మన్ వాంకు డోత్ గోపాల్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండల కాంగ్రెస్ ఆదివాసీ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్ జారీచేసిన నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, గోపాల్‌నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు చంద్రప్రకాష్ మాట్లాడుతూ.... పదవులు పొందడం కాదు... చేపట్టిన పదవికి న్యాయం చేస్తూ ప్రజా సేవలో నిమగ్నమై పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే క్రమంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. మండల ఆదివాసీ చైర్మన్ గోపాల్‌నాయక్ మాట్లాడుతూ.... పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు కార్యకర్తలు నిరంతరం పాటు పడాలన్నారు. నాపై పార్టీ ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్, మణియార ఓం ప్రకాష్, బూబ్ పోలగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మదన్‌లాల్

వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు మాటూరిపేటలో గుజ్జర్లపూడి సుబ్బారావు, వనిత కుమారి దంపతుల కుమార్తెలు చందన, అనూజ్ఞల ఓణీల వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చిన్నారులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవరాజు, నల్లబోలు వెంకటరెడ్డి, తోటకూర వీరబాబు, యంగ్రాతి గోపాలరావు, విలాసాగరం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పుపై తహశీల్దార్‌ను కలిసిన అఖిలపక్ష నాయకులు

వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:



రోడ్డు నిర్మాణం వెడల్పులో బుధవారం వైరా తహశీల్దార్‌ను అఖిలపక్ష పార్టీల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వైరా రింగు రోడ్డు నుండి రిజర్వాయర్‌కు వెళ్లే దారి ఎంతో ప్రాధాన్యత కలిగిందని, ఈ దారికి రెండుప్రక్కలా ఉన్న ప్రభుత్వ భూములను 66 అడుగుల మేరకు తొలగించే విధంగా చర్యలు చేపట్టడానికి సహకరించాలని, వంద సంవత్సరాల చరిత్ర కలిగిన వైరా రిజర్వాయర్‌కు ఖమ్మం జిల్లాలో టూరిజం హబ్‌గా ప్రఖ్యాతిగాంచిన పేరు ఉందని, అలాంటి రిజర్వాయర్‌కు ఖమ్మం వెళ్లే రోడ్డును కోటి రూపాయల వ్యయంతో నిర్మించేందుకు చేపట్టనున్న నిర్మాణం వెడల్పులో ఎలాంటి వివక్షత లేకుండా నిర్మించేందుకు అక్రమంగా కట్టిన కట్టడాలు తొలగించేందుకు నిబంధనల ప్రకారం చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బొంతు రాంబాబు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, కట్ల వెంకన్న, తోట నాగేశ్వరరావు, షేక్ అన్వర్, ముత్యాల కోటి, అప్పారావు, అన్వర్, సూర్యదేవర వెంకటక్రిష్ణ, రామారావు, సుధాకర్, పాలేపు నర్సింహారావు, కిలారు సురేందర్, కట్ల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌వో టు జీఎం

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :



కారేపల్లి మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వి సురేష్‌ను ఇల్లందు ఏరియా ఎస్‌వో టు జీఎం మల్లారపు మల్లయ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని గనుల వివరాలు నూతన జెకె ఓసి విస్తరణ పనులను గురించి తహశీల్దార్‌కు తెలిపారు. దానికి వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏరియా ఎస్టేట్ అధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా సుధాకర్‌కు డాక్టరేట్

వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:



వైరా పట్టణానికి చెందిన స్వర్గీయ బొర్రా వెంకటేశ్వరరావు తనయుడు బొర్రా సుధాకర్‌కు ఉస్మానియా యూనివర్శిటీలో రాజనీతి శాస్త్ర విభాగంలో డాక్టరేట్‌ను రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రమణ పర్యవేక్షణలో జరిగిన పరిశోధనా కార్యక్రమంలో బొర్రా సుధాకర్‌కు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఉస్మానియా యూనివర్శిటీలో రాజనీతి విభాగంలో 2018వ సంవత్సరంలో బొర్రా సుధాకర్ పిహెచ్‌డి ప్రవేశం పొందాడు. నిజాం కళాశాల రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రమణ పర్యవేక్షణలో ఏ క్రిటికల్ ఆఫ్ పొలిటికల్ పార్టిసిపేషన్ ఆఫ్ ఉమెన్ ఇన్ పంచాయతీరాజ్, ఎస్‌కె స్టడీ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ ఇన్‌టిఎస్ అనే అంశంపై పరిశోధన చేసిన బొర్రా సుధాకర్‌కు డాక్టరేట్‌ను అందించారు. బొర్రా సుధాకర్‌కు డాక్టరేట్ రావడం పట్ల వైరాకు చెందిన వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, పోలా శ్రీనివాసరావు, ఫణితి సైదులు, పంది సైదులు, రేవర్ల వెంకటేష్, దార్న వెంకటేశ్వర్లు, జాలాది రామక్రిష్ణ, పొన్నం ప్రసాద్ తదితరులు అభినందించారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :



కారేపల్లి ప్రభుత్వం ఆదివాసీ సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కారేపల్లి ఎస్సై వి రామారావులు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు కారేపల్లి మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కారేపల్లి ఎస్సై రామారావు, ఎంపీడీవో చంద్రశేఖర్‌లు పాల్గొని ప్రసంగిస్తూ ఆదివాసీలకు ఐక్యరాజ్యసమితి 1982లో ఆగస్టు 9 ఆదివాసీ దినోత్సవంగా ప్రకటన చేసి అన్ని ప్రయత్నాలు కూడా ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహించుటకు నిర్ణయం చేశారు. దానిలో భాగంగా ఆదివాసీలు విద్య, ఉద్యోగం వంటి రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తమ జీవితాలను మార్చుకొనుటకు విద్య ఒక్కటే ప్రథమ మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పూనమ్ శివారం, కల్తి రాంప్రసాద్, రేగులగూడెం గ్రామ సర్పంచి ఈసం అరుణ, తొడదెల గూడెం సర్పంచ్ బానుకుమార్, అల్లెం లక్ష్మీనారాయణ, ఆలం లింగరాజు, ఈశాల రాంబాబు, ఎట్టి కోటేశ్వరరావు, కల్తి పాండురంగయ్య, లక్ష్మణ్, ఎదలవల్లి శ్రీను, సీమల శ్రీనివాస్, ఈసం భాస్కర్, నాగేశ్వరరావు, వారితో పాటు వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఐసీడీఎస్ ఉద్యోగులు ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

కారేపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :

సింగరేణి మండలం బజ్యాతండా గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణ పనులకు బుధవారం బజ్యతండా గ్రామ సర్పంచ్ బానోత్ సంధ్యా రాందాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడ్డ పంచాయితీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గత 4సంవత్సరాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయితీలో దాదాపు అన్ని రహదారులు సీసీ రోడ్లు పూర్తయ్యాయని కొన్ని ప్రాంతాల్లో డ్రైన నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. హరితహారం కార్యక్రమంలో సంరక్షిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయితీలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా అందరి సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రధానంగా వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అజ్మీరా బుచ్చా, పంచాయితీ కార్యదర్శి భూక్యా రాకేష్, గ్రామ పెద్దలు అజ్మీరా భద్రు, అజ్మీరా భల్లు, అజ్మీరా నాన్య, అజ్మీరా నారాయణ, మాలోత్ బావుసింగ్, మాలోత్ పత్య, వాంకుడోత్ బాబులాల్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.20వేల బెడ్‌ను పేషెంట్‌కు వితరణ

వైరా,ఆగస్ట్09,ప్రభాతవార్త:



వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామానికి చెందిన ఎన్.వెంకటనర్సమ్మ అనే పేషెంట్‌కు రూ.20వేలు విలువ చేసే అడ్జస్టబుల్ బెడ్‌ను డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, నిరంతరం ప్రజాశ్రేయస్సులో గ్రేట్ విజన్‌క్లబ్ అందిస్తున్న చేయూతను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, 18వ వార్డు కౌన్సిలర్ ధనేకుల వేణు, పుయ్యూరు రామక్రిష్ణ, జాలా మహాలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రేషన్ డీలర్ల పాలాభిషేకం

కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త



సెక్రటేరియట్‌లో రేషన్ డీలర్ల ప్రతినిధులతో జరిపిన చర్యలు సఫలీకృతమై రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కారం చూపిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు సింగిశాల ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని రేషన్ డీలర్ల సమక్షంలో బుధవారం మండల ప్రధాన కూడలి, అంబేద్కర్ సెంటర్ నందు పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చాలీ చాలని కమీషన్‌తో ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్న రేషన్ డీలర్లకు కమీషన్ పెంపుతో పాటు జీవిత భీమా, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు కల్పించి, రేషన్ డీలర్లకు సంతోషాన్ని వారి జీవితాల్లో వెలుగును నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన రేషన్ డీలర్ల కమీషన్ క్వింటాకు 140 రూపాయలు, డీలర్లకు జీవిత భీమా రూ. 5 లక్షలు, గతంలో రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ ఉండేదని, ప్రస్తుతం దానికి 5 సంవత్సరాలకు పెంచటం సంతోషమన్నారు. దురదృష్టవశాత్తు డీలర్ చనిపోతే అంత్యక్రియలకు తక్షణసాయంగా ప్రభుత్వం రూ. 10 వేలు, హెల్త్ కార్డు రూ. 2 లక్షలు ప్రకటించడం ఆనందంగా ఉందని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. రేషన్ డీలర్ల సంక్షేమం కోసం కృషిచేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు, పౌరసరఫరాల శాఖామాత్యులు గంగుల కమలాకర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, గౌరవ అధ్యక్షుడు పద్మా దేవేందర్‌రెడ్డి, పద్మారావు గౌడ్, వినయ్ భాస్కర్‌లకు 17200 రేషన్ డీలర్ల కుటుంబ సభ్యుల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల కార్యదర్శి జంగా వెంకటేశ్వర్‌రెడ్డి, కాటేపల్లి రజనీకాంత్, నాగేశ్వరరావు, వేల్పాడి వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, కంచపోగు అమల తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు మృతి పార్టీకి తీరని లోటు

### అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి,ఆగస్టు 09,ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం, రామగోవిందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గాయం రాంబాబు మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. ఈయన మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం రాంబాబు స్వగ్రామమైన రామగోవిందాపురం వెళ్లి ఆయన పార్థీవ దేహానికి పూల మాలలువేసి నివాళ్లు అర్పించారు. రాంబాబు చురుకైన కార్యకర్తగా ఉంటూ ప్రజలకు సేవలు చేస్తూ మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని, రాంబాబు ఆకాల మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. రాంబాబు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్యే సండ్రతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్‌కూసంపూడి మహేష్,, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీను, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, బి. శ్రీనివాసరావు, పాకాలపాటి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షుడు ఎస్.కె. రఫి, గ్రామశాఖ అధ్యక్షుడు మాదిరాజు వాసు, బీఆర్ఎస్ నాయకులు తుంబూరు దామోదర్‌రెడ్డి, రాజమళ్ల కృష్ణమూర్తి, రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, మట్టా ప్రసాద్ తదితరుల ఉన్నారు.

## ఆదివాసీల ముద్దు బిడ్డ కొమరం భీం

సత్తుపల్లి,ఆగస్టు 09,ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు సత్తుపల్లిలో ఆదివాసీ సంఘాలు, కాంగ్రెస్, సీపీఐ, తదితర పార్టీల ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన కొమరం భీం విగ్రహానికి ఆదివాసీ సంఘ నాయకులు ఎంపిటీసీ ఇర్ప కృష్ణారావు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, కొండూరు సుధాకర్, సీపీఐ నాయకులు దండు ఆదినారాయణ తదితరులు వేరు వేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీలు ఐక్యంగా ఉండి తమ సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవడానికి,హక్కులను రక్షించుకోవడానికి కొమరం భీం స్ఫూర్తితో ఉద్యమించాలని ఆదివాసీ సంఘ నాయకులు, ఇర్ప కృష్ణారావు,కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, కొండూరు, సీపీఐ నాయకులు దండు ఆదినారాయణలు పిలుపునిచ్చారు." జల్ జమీన్ ... జల్ జంగిల్ నినాదంతో పోరాడిన మహోన్నత వ్యక్తి కొమరం భీం అని ఆయన చూపిన మార్గాన్ని ఆనుసరించాలని ఈ సందర్భంగా ఆదివాసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీల నాయకులు మొగిలి నాయకులు, పూసి గోవర్ధన్, భీమయ్య, వీరభద్రం, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, రాంబాబు, మందపాటి పద్మజ్యోతి రవీంధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, వెంకట నారాయణరెడ్డి, దొడ్డా అమ్ములు , సీపీఐ నాయకులు దండు ఆదినారాయణలు మరియు ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.

## ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది

పెనుబల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసీ బాంధవుడు అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రమైన పెనుబల్లిలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని గిరిజన నాయకుడు, పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొని మాట్లాడుతూ అడవినే నమ్ముకుని, నిష్కల్మష హృదయులైన ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా తెలంగాణలో ఆదివాసి అభివృద్ధి కార్యచరణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తుందన్నారు. ఈ సందర్భంగా అందరికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహ దాత, గౌరారం సర్పంచ్ కాక రుద్రజారాణిను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్యా వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకటరావు, చెక్కిలాల లక్ష్మణరావు, చింతనిప్పు సత్యనారాయణ, భూక్యా ప్రసాద్, పసుమర్తి వెంకటేశ్వరరావు, కొమరం భీమ్ సంఘ బాధ్యులు కొర్సా గంగాధర్, కాక వెంకటేశ్వర్లు, పద్దం తిరుపతిరావు, కాక సీతారాములు, సర్పంచ్‌లు పద్దం వెంకటేశ్వరరావు, కాక రుద్రజారాణి, మందడపు అశోక్‌కుమార్, తేజావత్ తావూ నాయక్, ఎంపిటిసి ఇర్పా రమణ, అఖిలపక్ష నాయకులు చలమాల విఠల్‌రావు, కాటినేని శ్రీనివాస్, తెల్లం సురేష్, ఆదివాసీ యూత్ పెనుబల్లి మండలం కొర్సా గంగాధర్, కొర్సా బుచ్చాలు, పద్దం తిరుపతిరావు, తెల్లం సురేష్, కారం వెంకటేశ్వరరావు, కారం ముఖేష్, సరియం నాగేశ్వరరావు, యాసం సైదులు, అన్ని గ్రామాల ఆదివాసీ నాయకులు, భద్రారెడ్డి, వంగా నిరంజన్ గౌడ్, యలమర్తి శ్రీను, చంటి, వెంకీ, లగడపాటి శ్రీను, పోతురాజు, తాళ్ళూరి శేఖర్‌రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మసీద్ నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ మస్తాన్

తల్లాడ, ఆగస్టు 09, ప్రభాతవార్త



తల్లాడ మసీద్ నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ మస్తాన్, ఉపాధ్యక్షులుగా మెహరాజ్, జాయింట్ సెక్రటరీగా ముస్తఫా, యాకుబ్, కోశాధికారిగా నిజాం, సెక్రటరీగా జానీ తదితరులను ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన మసీద్ నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్షులు మస్తాన్ మాట్లాడుతూ ముస్లింల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని, ముస్లింలకు సహాయ సహకారాలు అందిస్తామని, ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అక్బర్, ఈసూబ్, చాంద్‌పాషా, ముజాఫర్, మున్నా, దస్తగిరి, అహ్మద్, మస్తాన్, నాగుల్‌మీరా, బాబు, జానీ, యూసుఫ్, నిజాముద్దీన్, గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



## చిన్నారిని ఆశీర్వదించిన పిసిసి సభ్యులు

కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన పానుగంటి శ్రీమన్నారాయణ, సింధూరాణి దంపతుల పుత్రిక హిమశ్రీ అన్నప్రాసన వేడుకకు పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నరేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా బాధితులకు రక్తదానం

కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త



సినీ నటుడు, ప్రిన్స్ మహేష్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా కల్లూరులో బుధ వారం తలసేమియా బాధితులకు రక్తదానం క్యాంప్ ఏర్పాటు చేశారు. చంపసాల వెంకటకృష్ణ, కట్టబోయిన కిషోర్‌లు ఏర్పాటు చేసిన ఈ రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ రాధాకృష్ణమూర్తి, డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు కొదమ సింహం వంశీ, మట్టూరు జనార్ధన్, వార్డు మెంబర్ అష్రఫ్, మాజీ వార్డు మెంబర్ మహబ్, మద్దబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం బెటాలియన్‌లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి,ఆగస్టు 09,ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం, గంగారం 15వ గిరిజన బెటాలియన్‌లో బుధవారం కమాండెంట్ పి. వెంకట రాములు ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కార్యాలయం ముందు ఆదివాసీల ఆరాధ్య దైవమైన ఏకలవ్యుని విగ్రహానికి కమాండెంట్ వెంకట్రావు వారి సిబ్బంది పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కమాండెంట్ వెంకట్రావు మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతకు మరియు వారి యొక్క నిజాయితీకి ఏకలవ్యుడు నిదర్శనమని అంతటి మహనీయుడిని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున స్మరించుకోవడం మనందరి ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. ఆదివాసీలే కాకుండా అన్ని వర్గాలకు చెందినటువంటి వారికి ఏకలవ్యుడు మార్గ దర్శకులని అలాంటి గొప్ప వ్యక్తి ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలని వెంకట రాములు కోరారు. ఈ కార్యక్రమంలో అ ధనపు సహాయ దళాధిపతులు ఎం. ఉదయ్ భాస్కర్‌రావు, ఆర్. నాగేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, ఆర్ఐలు, ఆర్ ఎస్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

తల్లాడ, ఆగస్టు 09, ప్రభాతవార్త



మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన ముస్లిం పేద విద్యార్థి జాన్‌పాషాకు ఉన్నత చదువుల నిమిత్తం షేక్ కమల్ ఆధ్వర్యంలో ముస్లిం సేవా సమితి సభ్యులు బుధవారం రూ. 8 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సేవా సమితి నాయకులు షేక్ మస్తాన్, షేక్ మజార్, జాని, మెహరాజ్, గాలిబ్, ముస్తఫా, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పలు తెప్పలుగా గృహలక్ష్మి దరఖాస్తులు

తల్లాడ, ఆగస్టు 09, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో గృహలక్ష్మి పథకం క్రింద లబ్ధిదారులు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక డ్రమ్ములో దరఖాస్తులు వేస్తున్నారు. గత మూడు రోజుల నుండి లబ్ధిదారులు మండలంలోని వివిధ గ్రామాల నుండి రేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను చేసి వేస్తున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న తహశీల్దార్ రవికుమార్ సిబ్బందిని ఎప్పటికప్పుడు దరఖాస్తులపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది.

## పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఐఎంఐ విజయవంతం

*నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుస్సు (ఐఎంఐ) కార్యక్రమం విజయవంతమైంది. టీకాలు వేయించుకుని అయిదేళ్ళలోపు పిల్లలను వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి గుర్తించి టీకాలు వేసారు. సింగారెడ్డిపాలెం, పైనంపల్లి గ్రామాలలో ఎస్ఎంవో (డబ్ల్యూహెచ్‌వో)-ాక్టర్ ప్రశాంత్, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్ రమణ టీకాల తనిఖీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు యశోద, నాగమణి, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రేస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



రాబోయే ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధిని గెలిపించేందుకు యువజన కాంగ్రేస్ కార్యకర్తలు కృషి చేయాలని యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పిలుపు నిచ్చారు. బుధవారం సుర్దేపల్లి గ్రామం నందు యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రేస్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను ఆయన కట్‌చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు గరిడేపల్లి రామారావు, యడవల్లి నాగరాజు, వీరబాబు, పచ్చిపాల సాయి, కాసాని వెంకటేష్, మహేష్, రవీంద్ర, చంద్రశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## సమ్మె విరమించి విధుల్లో చేరిన గ్రామపంచాయితీ కార్మికులు

*కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలంలో నెల రోజులకు పైగా తమ న్యాయమైన సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ నిరవధిక దీక్షలు నిర్వహించిన గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మెను విరమించి బుధవారం విధుల్లో చేరారు.ప్రభ ుత్వ పెద్దలు, జేఏసీ సూచనల మేరకు సమ్మెను వారు విరమించారు.అందులో భాగంగానే కామేపల్లి పంచాయితీకి చెందిన కార్మికులు ఇన్‌చార్జ్ సర్పంచ్ అజ్మీర అర్జున, కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్‌ల సమక్షంలో విధుల్లో చేరారు.విధుల్లో చేరిన వారిలో కార్మికులు శీలపాక శేషయ్య,అజ్మీర రమేష్‌నాయక్, పెరుగు శ్రీను, కన్నెబోయిన హన్మంతరావు, అజ్మీర నవీన్, అజ్మీర భక్తియా తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడు గ్రామ పంచాయితీలో అభివృద్ధి శూన్యం

*తిరుమలాయపాలెం, ఆగస్టు 9, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం రూ. కోట్లు ఖర్చు పెడుతున్న ఏ ఒక్క గ్రామం అభివృద్ధికి నోచుకోవట్లేదని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండల న్యూడెమోక్రసి కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం ఏర్పడి 5సంవత్సరాలు గడుస్తున్న దళిత కాలనీలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని, వర్షాలు వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీది బజార్లలో సీసీ రోడ్లు లేక సైడ్ కాల్వలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పంచాయితీ పాలకవర్గానికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవట్లేదని బచ్చోడు దళిత కాలనీ 10వ వార్డులో 11కెవి విద్యుత్ లైను ఇండ్లపై నుంచి వెలుతుందని ఎన్నోసార్లు కరెంటు వైర్లు తెగి ఇండ్లపై పడి ప్రమాదాలు సంభవించాయని ఎప్పటినుంచో చెపుతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవట్లేదని, వెంటనే విద్యుత్ లైన్‌ను ఇండ్లపై నుంచి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీలో ఏలాంటి గ్రామ సభలు నిర్వహించకుండా తీర్మానాలు చేసి పనులు చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఏ పని చేయాలన్నా గ్రామ పంచాయితీ పాలకవర్గం సమావేశమై తీర్మానం చేసి పనులు చేయాల్సి ఉంటుంది. ఏలాంటి గ్రామ సభలు నిర్వహించకుండా తీర్మానాలు చేసి పనులు చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఏ పని చేయాలన్నా గ్రామ పంచాయితీ పాలకవర్గం సమావేశమై తీర్మానం చేసి పనులు చేయాల్సి ఉంటుంది. ఏలాంటి సమావేశాలు లేకుండానే తీర్మానాలు చేసి పనులు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు పంచాయితీ పాలకవర్గం నిర్వహించిన పనులపై సమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గృహాలక్ష్మీ దరఖాస్తు చేసుకున్న వారికి రశీదు ఇవ్వాలి...

*తిరుమలాయపాలెం, ఆగస్టు 9, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకానికి ఎంతో మంది నిరుపేదలు ధరఖాస్తు చేసుకుంటున్నారని వారి నుండి ప్రభుత్వ అదికారులు ధరఖాస్తు పొందిన తర్వాత వాళ్ళకే రశీదు ఇవ్వాలని మండల న్యూడెమోక్రసీ కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన న్యూడెమోక్రసీ జనరల్ భాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని ప్రతి ఏటా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వాగ్దానాలకే పరిమితమైనదని ఏ ఒక్క హామీ నెరవేరలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాన ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎలక్షన్‌లో ఎన్నో హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి నెరవేర్చలేదని దళితులకు 3ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేజీ టూ ఫీజీ ఉచిత విద్య నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళిత బంధు ఇలాంటివి ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలు మోసం చేశారని, మళ్ళీ 3వ సారి ఎన్నికల్లో గెలుపొందినందుకు మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎలక్షన్‌లో కేసీఆర్ మాటలు నమ్మబోరని అన్నారు. ప్రస్తుతం ప్రజలు ప్రభుత్వాన్ని నమ్మి గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తులు తీసుకుంటున్నారని వారికి గడువు తేదీని పెంచాలని మద్యం టెండర్లకు ఇచ్చిన విలువ గృహ లబ్దిదారులకి తేదీ పొడిగించడం తో పాటు వచ్చిన దరఖాస్తు పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని మంద్రాజుపల్లి గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ వెల్లడించారు. బుధవారం మంద్రాజుపలి ్ల గ్రామం నందు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిభిరంను ఆమె ప్రారంభించారు. ఈ శిభిరంలో 60గేదెలు, 30 దూడలకు మండల

పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ శిభిరంలో 160 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసారు. టీకాలు సకాలంలో వేయించడం వలన పాలదిగుబడి తగ్గకుండా చూడువస్తుందని, నాణ్యమైన పాలఉత్పత్తి పొందవచ్చునని, చూడి పశువులలో ఈడ్చుకుపోవడం తగ్గించవచ్చునని చెప్పారు. ఈ పశువైద్య శిభిరంలో మైక్రోలెట్స్ కంపెనీ తరుపున మేనేజర్ శంకర్, నవీన్ పాల్గొని ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, రైతులు నెల్లూరి భాస్కరరావు, తాటికొండ కన్నయ్య, దండా రాధాకృష్ణ, నెలూరి వెంకటేశ్వర్లు, నెల్లూరి అప్పారావు, విఎల్‌వో విశాలాక్షి, గోపాలమిత్రులు

## నూతన ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత అంతోటి అచ్చయ్య

*కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*




కామేపల్లి నూతన పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ పి.ప్రవీణ్‌కుమార్‌ను కామేపల్లి మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ అంతోటి అచ్చయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర రాందాస్‌నాయక్, కామేపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ గండమాల చందు తదితరులు బుదవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు....

*కామేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



గృహలక్ష్మీ పథకం కోసం ధరఖాస్తు చేసుకోవడంలో రేషన్ కార్డును తప్పనిసరి చేయొద్దని కామేపల్లి మండలం పింజరవ ౦డుగు ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ మండల నాయకులు నల్లమోతు లక్ష్మయ్య ప్రభుత్వం,అ ధికార యం౦ తాంగంను బుధవారం కోరాం ు.బిఆర్ఎస్ మెనిఫెస్టో గృహ నిర్మాణానికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పి నేడు 3లక్షలు ఇస్తామనడం సరికాదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు.గృహలక్ష్మీ అర్హత పత్రాల నుండి రేషన్ కార్డును సత్వరమే తొలగించాలన్నారు.లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కొమరం భీం, సోయం గంగులు విగ్రహావిష్కరణలు

*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 09, ప్రభాతవార్త:*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎండిఓ కార్యాలయం పక్కన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలు ఆదివాసీ సంఘాల నాయకులు కొమరం భీం, సోయం గంగులు విగ్రహాలను ఆవిష్కరించారు. బుధవారం తొలుత ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించి కొమరం భీం, సోయం గంగులు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ " జల్ .. జంగిల్... జమీన్ " అనే నినాదంతో దండు కట్టి పోరు బాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరులు కొమరం భీమ్‌ను కొనియాడారు. అలాగే దమ్మపేట ప్రాంతంలో సోయం గంగులు అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం, జారె ఆదినారాయణ, కట్రం స్వామి దొర, ఒగ్గెల పూజ, కట్టం ఎర్రప్ప, బండారి సూర్యనారాయణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కొర్సా వెంకటేష్ దొర, నాయకులు రామారావు, పెనుబల్లి ప్రసాద్, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు కొమరం కృష్ణ, పాయం పవణ్ కుమార్,కారం రాందాస్, ఆదివాసీ విద్యార్థి సంఘ నాయకులు వాడె వీరస్వామి, చిన్నబాబు, వెంకన్న తదితర ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పినపాక ఏజెన్సీలో 9 చెక్‌డ్యాంలకు రూ.67.22 కోట్ల నిధులు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 9 :

పినపాక నియోజకవర్గంలో 9 చెక్‌డ్యాంలకు రూ.67.22 కోట్ల నిధులు మంజూరు వచ్చాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. కిన్నెరసాని వాగుపై అనంతోగు వద్ద చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.9.51 కోట్లు, పదుగోని గూడెం వద్ద చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.5.88 కోట్లు, మైలారం వద్ద రూ.8.69 కోట్లు, పడిగాపురం వాగుపై చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.15.10 కోట్లు నిధులు మంజూరు వచ్చాయని ఆయన తెలిపారు.



**-లోటారి, నీలాద్రిపేట గుండిల ప్రాజెక్టులకు అనుమతులు**

పినపాక నియోజకవర్గంలోని పినపాక మండలం తోగ్గూడెం సమీపంలో నిర్మించతలపెట్టిన లోటారి గండి ప్రాజెక్టుకు ప్రభుత్వం ప్రాథమిక అనుమతులు లభించాయి. ఇందుకు అనుగునంగా త్వరలోనే ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టు డీపీఆర్ తయారు చేయనున్నారు. అదే విధంగా కరకగూడెం మండలం పద్మపురం సమీపంలో నిర్మించనున్న నీలాద్రిపేట గండి ప్రాజెక్టుకు ప్రాథమిక అనుమతులు లభించాయి. దీనికి డీపీఆర్ సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఆయన కృషితోనే ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు లభించాయని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపారు.



# కేటీపీఎస్ 5, 6 దశల కర్మాగారాన్ని సందర్శించిన జెన్కో డైరెక్టర్

పాల్వంచ, ఆగస్టు 9 – ప్రభాతవార్త:

పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారాన్ని టీఎస్ జెన్కో డైరెక్టర్ (థర్మల్) బదావత్ లక్ష్మయ్య బుధవారం సందర్శించారు. త్వరలో వార్షిక మరమ్మతులు నిర్వహించాల్సిన 500 మెగావాట్లు, 250 మెగావాట్లు యూనిట్లను పరిశీలించి తగు సూచనలను చేయడం జరిగింది. చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. యూనిట్ల వార్షిక మరమ్మతులకు అవసరమైన స్పేర్స్ ను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఈ రత్నాకర్, సీఈ ప్రభాకర్, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ధర్మారావు, పి.కృష్ణ, రామారావు, మోక్షవీర్‌లు పాల్గొన్నారు.

# బిసిలకు బడ్జెట్‌లో సగం నిధులు కేటాయించాలి

**-రాష్ట్రంలో బిసి సబ్‌ప్లాన్ తోనే అందరికి న్యాయం: భట్టివిక్రమార్క**

**-బిసివర్గాల ఆర్థికస్వావలంబనే లక్ష్యంగా 'బిసిబంధు'**

**-9ఏళ్ళలోనే అన్నివర్గాలకు సముచిత న్యాయం : లింగాలకమల్‌రాజ్**

**-నియోజకవర్గపరిధిలో 300మందికి బిసిబంధు చెక్కుల పంపిణీ**



మధిర,ఆగస్టు9(ప్రభాతవార్త

రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బిసిల సంక్షేమానికి ఆర్థిక స్వావలంభనకు బడ్జెట్‌లో సగభాగం నిధులను కేటాయించాల్సిన అవసరం ఉన్నదని, మధిర శాసనసభ్యులు,సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క అన్నారు. బుధవారం పట్టణంలోని వర్తకసంఘం కళ్యాణమండపంలో జిల్లా బిసిసంక్షేమాధికారిణి జ్యోతి అధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న బిసిబంధు' పథకం కింద మధిర నియోజకవర్గ పరిధిలో తొలివిడతగా ఎంపిక చేసిన 300 మంది లబ్దిదారులకు రూ.1లక్ష చొప్పున చెక్కులను పంపిణీచేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి వారి అభివృద్ధికి గాను సబ్‌ప్లాన్‌ను చట్టం చేయడం ద్వారా ఆయా వర్గాలకు ప్రతిబడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే జనాభాప్రాతిపదికన బిసిల కోసంకూడా బిసి సబ్‌ప్లాన్‌ను ఏర్పాటుచేయడం ద్వారానే న్యాయం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో బిసిసబ్‌ప్లాన్ చట్టబద్దతకోసం తన వంతు కృషిచేస్తానన్నారు. సంక్షేమపథకాల ద్వారా ప్రజలకు అందించే తోడ్పాటు ఎవరి వ్యక్తిగత సొమ్ముకాదని,ప్రజలసొమ్మేనన్నారు. గడిచిన ఐదేళ్ళకాలం నుండి బిసికార్పోరేషన్ ద్వారా అందాల్సిన రుణాల నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికచేయూతతో లబ్దిపొందిన వారందరూ ఉపాధిదిశగా వ్యాపారాలు చేసుకుని సంతోషంగా ఉండాలని కోరారు. అంతకు ముందు మాట్లాడిన జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ రాష్ట్రంలో గడిచిన 9ఏళ్ళకాలం నుండే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఫలాలను అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది.సిఎం కెసిఆర్‌దేనన్నారు. రాష్ట్రంలో అణగారిన వర్గాలకు దళితబంధు ద్వారా సహాయాన్ని అందిస్తున్నామని, నియోజకవర్గ పరిధిలో 1100మందికి త్వరలోనే వీటికి సంబంధించిన చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. చేతివృత్తులవారికి తోడ్పాటు, చేనేత,గౌడ తదితర వృత్తులవారికి 50ఏళ్ళకే ఫించన్‌ను అందించడంతో పాటు బీమాను వర్తింపచేసి వారి కుటుంబాలకు అండగా నిలవడం జరుగుతున్నదన్నారు. కులవృత్తులను ప్రోత్సహించడంతో పాటు వారి ఉపాధిని మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతినెల నియోజకవర్గం పరిధిలో 300ల చొప్పున లబ్దిదారులకు ఈ ఆర్థిక చేయూతను అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమపథకాలు పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలుచేసేందుకు యోచిస్తున్నా యన్నారు. లబ్దిదారులంతా ప్రభుత్వ తోడ్పాటు తో వృత్తినైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్, ఎంపిపి మెండెంలలిత, ఎఎంసిఛైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఎర్రుపాలెం,బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల ఎంపిపిలు సౌభాగ్యం, పున్నయ్య, హరిప్రసాద్, శిరీష, జడ్పీటిసిలు సుధీర్‌బాబు, వర్స గానికిశోర్, దుర్గ, అనితలతో పాటు ఆత్మఛైర్మన్ గుర్రం రామారావు, మధిర ఎంపిడివో సిలార్‌సాహెబ్, అన్నిమండలాల రైతుబంధు కన్వీనర్‌లు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**-సాంప్రదాయ ఆదివాసీ నృత్యాలు, కొమ్ము డ్యాన్స్‌లతో హోరెత్తిన మండల కేంద్రం**

**-వివిధ పార్టీల కార్యాలయాలు, పలు గ్రామాల్లో ఆదివాసీ జెండాల ఆవిష్కరణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలోని ఆదివాసీలు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ పార్టీలకు ఆదివాసీ నాయకులు, ఆదివాసీ సంఘ నాయకులు ఆదివాసీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల్లో ఉన్న ఆదివాసీ నాయకుల మండలంలోని పలు గ్రామాల్లో ఆదివాసీ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రం లక్ష్మీనగరం గ్రామంలో ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం ఆడుతూ .. పాడుతూ నృత్యాలు చేశారు. ములకపాడు గ్రామం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఆదివాసీ హక్కుల కోసం తీసుకువచ్చిన చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయాలని ఆదివాసీల అభివృద్ధికి ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి హక్కుల అమలు కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. లక్ష్మీనగరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎంపీపీ రేసులక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఆదివాసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్లం నరేష్, ఆదివాసీ జెండాను ఎగురవేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదివాసీ జెండాను ఎగురవేశారు. టీపీజీఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించి సీపీఐం కార్యాలయం వద్ద ఆదివాసీ జెండాను ఎగురవేసి ఆదివాసీ హక్కులు అమలుపై వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ సర్పంచ్‌లు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఆదివాసీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఇల్లందు, ఇల్లందు టౌన్,

పాల్వంచ రూరల్,

భద్రాచలం టౌన్

సంప్రదించాల్సిన చిరునామా

జె.వెంకటరత్నం బ్యూరో ఇన్‌చార్జ్ సెల్: 8008003364

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా